వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 30 మే 2023

చిట్లూరు రైతు భరోసా కేంద్రం తనిఖీ చేసిన ఎపి సీడ్స్ ఎండి శేఖర్‌బాబు

రామాపురం, మే 29ప్రభాతవార్త:

చిట్లూరు రైతు భరోసా కేంద్రంను రాష్ట్ర ఎపి సీడ్స్ ఎండి శేఖర్‌బాబు సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌ను విత్తన పంపిణీకి సిద్ధంగా ఉన్న వేరుశనగ కాయల నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. జీలుగ విత్తన పంపిణీని పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. రైతు భరోసా కేంద్ర సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని రైతు భరోసా కేంద్రం సిబ్బందికి సూచనలు ఇచ్చారు. నాణ్యమైన విత్తనాలను రైతులకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా విత్తన ఎపి సీడ్స్ ఎండి జగదీష్, మండల వ్యవసాయాధికారి వై. నాగమణి, రైతు భరోసా సిబ్బంది చంద్రకళలు పాల్గొన్నారు.

యువతను మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంచాలి

సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా

పీలేరు, మే 29 ప్రభాతవార్తః

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన యువత చదువులు వదిలి, సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులవు తున్నారు. ఒకసారి అలవాటు పడిని యువత ఎంతటి అఘాయిత్యాలకైనా సిద్ధపడుతుంది, కావున వారి భవిష్యత్తు పాడవకుండా వారి కదలికలను గమ నిస్తూ శ్రద్ధ వహించాలని సూచించారు. వేసవి సెలవుల్లో ఈతకు వెళ్లి ప్రమా దాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. బాలికలపై లైంగిక వేధింపు లను అరికట్టటండి, ఎవరైనా మీ శరీర రహస్య బాగాలను తాకినా అసౌకర్యాన్ని కలిగించిన వెంటనే అరవండి, పరుగెత్తండి, పెద్దలకు తల్లిదండ్రులకు తెలియ జేయవలెను, టోల్ ఫ్రీ నెంబరు 1098,100,181లకు తెలుప గలరు. తక్షణ సహాయం కొరకు మన సీఎం జగనన్న ప్రారంభించిన దిశ యాప్ మీ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవాలని సర్పంచి హబీబ్‌బాషా తెలిపారు.

మైనింగ్ పేరుతో అక్రమ వసూళ్లు

అనుమతులు వచ్చాయని భారీగా వసూలు చేస్తున్న వ్యక్తులు

ఫిర్యాదులతో రంగంలోకి దిగిన అధికారులు

అనుమతులు ఇవ్వలేదంటున్న మైనింగ్ అధికారులు

వసూళ్కకు పాల్పడుతున్నదెవరు?

అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?

బద్వేలు, మే 29 ప్రభాతవార్త :

బద్వేలులో అక్రమంగా మట్టి తవ్వకాలకు అనుమతులు వచ్చాయని భారీగా వసూళ్కకు పాల్పడుతున్న వ్యక్తులపై అధికారులు ఇంత వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వరుసగా ఫిర్యాదులు వెళ్ళివెత్తినప్పటికీ ట్రాక్టర్లను మాత్రమే సీజ్ చేశారు తప్ప, వసూళ్కకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేశారు. అనుమతులు వచ్చాయని ఎక్కడ మట్టి తవ్వినా, త్రవ్వించినా తమకు డబ్బు కట్టాలంటూ కొంత మంది అక్రమ వసూళ్కకు పాల్పడడం గత కొద్ది రోజులుగా జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఫిర్యాదులు అనేకం రావడంతో వేగంగా స్పందించిన అధికారులు ట్రాక్టర్లను సీజ్ చేశారు తప్ప, ఆ వ్యక్తులపై చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేసినట్లు స్పష్టంగా కనపడుతుంది. ప్రతి ట్రాక్టర్ నుండి రూ.250 నుండి 300 రూపాయలు వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. టిప్పర్‌ల నుండి భారీగా నగదు వసూలు చేసినట్లు తెలిసింది. దీన వెనుక ఎవరు ఉన్నారు? అక్రమ మైనింగ్ పేరుతో ఎందుకు భారీగా వసూళ్కకు పాల్పడుతున్నారు? అధికారులు ఎందురు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నార్థకంగా మారింది. బద్వేలులో మట్టిని తరలించాలంటే ఖచ్చితంగా రెవిన్యూ డివిజన్ అధికారి గానీ, తహసీల్దారు స్థాయి అధికారి గానీ అనుమతి ఇస్తేనే మట్టిని తవ్వి తరలించాలి. అలా కాకుండా గతంలో ఇష్టానుసారంగా మట్టిని తవ్వి కొండకు చిల్లులు పెట్టి కొండలను పిండి చేసి మట్టిని తవ్విన సంఘటనలు అనేకం ఉన్నాయి. అప్పుడు కూడా అధికారులు చూసీ చూడనట్లు ఉన్నారే తప్ప ఏ ఒక్కరిపైన చర్యలు తీసుకోలేదు. కానీ ప్రస్తుతం బద్వేలులో నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి. ఈ నిర్మాణాలకు మట్టి తప్పనిసరి కావడం, దొంగచాటుగా మట్టిని తోలుకోవడం జరుగుతుంది. అనుమతితో తోలుకోవాలంటే అధికారులు అనేక నిబంధనలు పెట్టడంతో ఇల్లు కట్టుకునే యజమానులు దొంగచాటుగా ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నట్లు సమాచారం. ఈ నిబంధనలు పేరుకే ఉన్నప్పటికీ యధాతథంగా మట్టి తవ్వకాలు జరిగిన సంఘటనలు బద్వేలులో అనేకం ఉన్నాయి. రాత్రింబవళ్ళు మట్టిని తోలి లక్షలు గడించిన నాయకులు లేకపోలేదు, రెవిన్యూ సిబ్బంది లేకపోలేదు. అయితే ప్రస్తుత పరిస్థితులలో మైనింగ్ పేరుతో మళ్ళీ అక్రమాలకు పాల్పడుతున్నట్లు స్పష్టంగా కనపడుతుంది. భారీగా వసూళ్కకు పాల్పడుతూ మైనింగ్‌కు అనుమతులు వచ్చాయని అక్రమంగా ట్రాక్టర్ల యజమానుల నుండి వసూళ్లు చేస్తుండడంతో ఈ విషయం బట్టబయలే ఆర్డీవో దృష్టి పోవడంతో ఆర్డీవో విచారణ జరిపినప్పటికీ అసలు వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వారిపై విచారణ పేరుతో వదిలేయడంతో మరోసారి ఈ దందా జరగదనే గ్యారెంటీ ఏమైనా ఉందా అంటే అది కొద్ది రోజులు మాత్రమే, మళ్ళీ యథాతథంగా అక్రమ మైనింగ్ పేరుతో దందలకు పాల్పడరని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా ఇలాంటి వారిపై చర్యలు తీసుకుంటే మరొకరు ఇలాంటి వాటికి పాల్పడరని, అంతే కాకుండా పేదలకు మట్టిని తరలించడంలో అధికారులు చూసీ చూడనట్లుగా ఉండాలి తప్ప కఠినమైన ఆంక్షలు పెడితే ఇలాంటి దందాకు పాల్పడే వ్యక్తులు దోచుకోవడం తప్ప పేదలకు ఎలాంటి న్యాయం జరగదని పలువురు అధికారుల తీరుపై మండి పడుతున్నారు.

అమలుకు నోచుకోని వాహన నిబంధనలు

కనిపించని హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లు

సొంత కార్లను అద్దె కార్లుగా వనియోగిస్తున్న అధికారులు

పట్టించుకోని అధికారులు

రాయచోటి, మే 29 ప్రభాతవార్త :

ప్రజల భద్రత దృష్ట్యా వాహనాల వినియోగానికి సంబంధించి పలు నిబంధనలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించే వాటిని అమలు చేయాల్సిన అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని విమర్శలు ఉన్నాయి ముఖ్యంగా వాహనాల్లో నిబంధనల ఉల్లంఘన దుర్వినియోగాన్ని అరికట్టేందుకు తీసుకొచ్చిన హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్లను పలువురు బిగించుకోవడం లేదు దీనివల్ల ఉల్లంఘనలు కెమెరా కళ్ళకు చిక్కడం లేదు తప్పనిసరిగా ఉండాల్సిన వీటికి బదులు తమకు ఇష్టం వచ్చినట్లుగా వాహనాలకు బిగిస్తున్నారు సాక్షాత్ ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధుల వాహనాలు నుంచి ప్రైవేటు వ్యక్తుల వరకు ఈ ధోరణి పెరిగిపోయింది కేంద్ర ప్రభుత్వం హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లను తప్పనిసరి చేస్తూ 2013 డిసెంబర్ లో చట్టంలో సవరణలు తెచ్చింది ఇది పూర్తిస్థాయిలో 2014 నుంచి అమలులోకి వచ్చింది అప్పటినుంచి రిజిస్ట్రేషన్ అయ్యే ప్రతి వాహనానికి విధిగా ఈ రకం ప్లేట్లనే ఏర్పాటు చేయాల్సి ఉంది కానీ ఈ నిబంధనలు ఉల్లంఘించి చాలామంది సొంత నెంబర్ ప్లేట్లను బిగిస్తున్నారు ప్రభుత్వ వాహనాలకు సంబంధించి కూడా నెంబర్ ప్లేట్ల ఉల్లంఘనలు ఎక్కువగా ఉన్నాయి. ప్లేట్లపై సంబంధిత హోదా శాఖను తెలిపేలా బోర్డులు పెడుతున్నారు ఇది కూడా మోటార్ వాహనాల నిబంధనలకు వ్యతిరేకం పలు వాహనాలు ఐ సెక్యూరిటీ ప్లేట్లను తొలగించి సొంత వాటిని బిగించారు ఇకపై తప్పని సరిగా ప్రభుత్వ వాహనాలతో పాటు అద్దె వాటికి కూడా ఈ రకమైన ప్లేట్లను ఏర్పాటు చేసుకోవాలని స్పష్టంగా నిర్దేశించారు హై సెక్యూరిటీ ప్లేట్లలో సంబంధిత వాహనం ఇంజన్ నెంబర్ సేసస్ నెంబర్లు వివరాలు నిక్షిప్తమై ఉంటాయి ఇటీవల కాలంలో డీలర్లు బిగించిన ప్లేట్లను చాలామంది ఉద్దేశపూర్వకంగా వంచుతున్నారు దీనివల్ల సి సి కెమెరాలు బండి నెంబర్ గుర్తించలేకపోతున్నాయి కొంతమంది ఫ్యాన్సీ నెంబర్ లపై మోజుతో తమకు నచ్చినట్లుగా అంకెలను రాయించుకుంటున్నారు ఇదిలా ఉంటే ప్రభుత్వ అధికారులు కారు వినియోగించుకునే సౌకర్యాన్ని కల్పించింది అయితే చాలామంది అధికారులు సొంత కార్ల లోనే అద్దె కార్ల పేరుతో వినియోగిస్తున్నారు అద్దె కారుకు సంబంధించి రవాణా శాఖలో ప్యాసింజర్ వాహనం కింద పన్ను కట్టాల్సి ఉంది ఆ విధంగా పన్ను చెల్లించిన దాఖలాలు కనిపించడం లేదు వాటిపై ఆన్ గవర్నమెంట్ డ్యూటీ అని తప్పనిసరిగా రాయాలి కానీ చాలా మంది అధికారులు ప్రభుత్వ వాహనం అనే ప్లేట్లు ఉపయోగిస్తున్నారు నంబర్ ప్లేట్ పసుపు రంగులో ఉండాలి కానీ అధికారుల నిబంధనలు పాటించడం లేదు మరోవైపు కొంతమంది బడా బాబులు తమ కార్ల విండోస్ కు బ్లాక్ గ్రీన్ స్టిక్కరింగ్ చేస్తున్నారు ఇటువంటి వాటిపై కూడా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు ఉన్నతాధికారులు ఇప్పటికైనా మేల్కొని వాహనం నిబంధనలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలి

సోమిరెడ్డిపల్లె ప్రభుత్వ పాఠశాలలో నిధులు గోల్‌మాల్?

ఎస్ఎస్ఏ డిఈకి వినతిపత్రం అందిస్తున్న విద్యా కమిటీ ఛైర్మెన్

బ్రహ్మంగారి మఠం, మే 29 ప్రభాతవార్త : మండల పరిధిలోని సోమిరెడ్డిపల్లె ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు క్రింద 3 లక్షలా 93 వేల రూపాయలు పాఠశాల మరమ్మత్తులకు నిధులు మంజూరయ్యాయి. పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయుడు ముచ్చర్ల రాధాకృష్ణ 3 లక్షలా 75 వేల రూపాయలు బ్యాంకులో డ్రా చేసేటపుడు విద్యా కమిటీ ఛైర్మెన్ చేత చెక్కు పై 47 వేల రూపాయలు మాత్రమే సంతకం చేశారని విద్యా కమిటీ ఛైర్మెన్ సుభద్రా దేవి తెలిపారు. మిగతా చెక్కులపైన పేరెంట్స్ కమిటీ వారు గానీ ఎవరూ సంతకం చేయకుండా చెక్కులపై నకిలీ సంతకాలతో 3 లక్షలా 75 వేల రూపాయలు డ్రా చేశారని కమిటీ ఛైర్మెన్, గ్రామస్తులు కలిసి విద్యా శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా వారు సోమవారం పాఠశాలను తనిఖీ చేసి ప్రధానోపాధ్యాయుడికి చెక్కు బుక్కు, బ్యాంకు అకౌంట్ తీసుకురావాలని చెబితే ఆయన మౌనం తప్ప అక్కడికి వచ్చిన విద్యా శాఖ డిఈకి ఏమాత్రం చూపించకుండా గ్రామస్తులు, పేరెంట్స్ కమిటీ వారు చేసేవి తప్పు అని, నేను డబ్బులు స్వాహా చేసినట్లు రుజువైతే అంతకు మూడింతలు కడుతానని విద్యా శాఖ అధికారులకు తెలపడంతో ముందు వారు చెక్కు బుక్కు, బ్యాంకు అకౌంట్ తీసుకురావాలని చెప్పడంతో ఏమి మాట్లాడకుండా మౌనంగా ఉండిపోయి తనకు రేపు నెల 5వ తారీఖు వరకు గడువు కావాలని విద్యా శాఖ అధికారులకు తెలపడం జరిగినది. ఎస్ఎస్ఏ డిఈ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెక్కు బుక్కు, అకౌంట్ పాసు బుక్కు తీసుకురావాలంటే తీసుకురాలేదు, కావున మేము ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి డబ్బులు ఏ విధంగా పోయాయి, ఎవరు మీద చెక్కు వ్రాయించి ఇచ్చారో 5వ తారీఖు వరకు వేచి వుండి అనంతరం చర్యలు తీసుకుంటామని కమిటీ సభ్యులకు, గ్రామస్తులకు తెలిపారు.

నష్టాల బాటలో పండ్ల తోటల రైతులు

- వింత తెగుళ్లతో నేలకొరుగుతున్న అరటి

ఓబులవారిపల్లె, మే 29, ప్రభాతవార్త:

దేశానికి వెన్నముకలాంటి వారు రైతులు. ఆరుగాలం కష్టపడి రూ.లక్షలకు లక్షలు అప్పులు చేసి వ్యవసాయం సాగు కోసం ఖర్చు చేస్తే ఒక పక్క ప్రకృతి వైపరీత్యాలు, మరో పక్క గిట్టుబాటు ధరలు లేక రైతులకు ఆశించిన ప్రతిఫలం అందక అప్పుల ఊబిలో కూరుకుపోతూ కుదేలవుతున్నారు. ఓబులవారిపల్లె మండలం తల్లెంవారిపల్లె గ్రామానికి చెందిన కె.రమణారెడ్డి అదే కోవలో మధు, శివయ్య, పెంచలయ్య, సుబ్రమణ్యంరెడ్డి, రమణ తదితర రైతులకు సంబంధించి పండ్ల తోటలు రైతులు ఆశించిన ధరలు లేక వింత తెగుళ్లతో అరటి పంట నేలకు ఒరగడంతో లక్షలు వెచ్చించిన డబ్బులు చేతికందకపోవడంతో అప్పుల బాధతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. బెంగళూరుకు వెళ్లే చిప్స్ తయారు చేసే నేలేంద్ర అరటి పంట చేతికందే సమయంలో ఎత్తు ఎక్కువ పెరగడం వల్ల మధ్యలో పురుగు తొలచడంతో సగానికి మెడ భాగం కింద రైతులకు తీవ్ర నష్టం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వ్యవసాయాధికారులు, ప్రభుత్వం గుర్తించి నష్టపోయిన రైతులకు ఆర్థికసాయం అందించాలని రైతులు కోరుతున్నారు.

స్పందన ఆర్జీలను నాణ్యమైన పరిష్కారం చూపాలి

కలెక్టర్ గిరీష పి.ఎస్.

రాయచోటి, మే 29 ప్రభాతవార్త :

స్పందన అర్జీలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, నాణ్యమైన పరిష్కారం చూపి.. ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్ నందలి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా "జగనన్నకు చెబుదాం - స్పందన అర్జీల నాణ్యమైన పరిష్కారం" చేయడంలో తీసుకోవాల్సిన చర్యలు, ఎలక్షన్స్, హౌసింగ్, గ్రామ వార్డు సచివాలయాలు తదితరాలపై జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, తాసీల్దార్లు, ఎంపీడీఓలు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా స్పందన అర్జీల పరిష్కారం ఉండాలన్నారు. కేవలం మొక్కుబడిగా అర్జీలను పరిష్కరించరాదని... అర్జీదారుని సమస్యపై క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలన చేసి.. వాస్తవ అంశాలను క్రోడీకరిస్తూ.. రీ ఓపెన్ చేయకుండా, అర్జి గడువు తీరేలోగా పరిష్కారం చేయాలన్నారు. బియాండ్ ఎస్-ఎల్పీ లోకి రాకముందే అర్జీలను పరిష్కరించాలి. ఇందుకు తగిన విధంగా ఎండార్స్మెంట్ చేయాలి. అర్జీలను నాణ్యతగా పరిష్కరించకుండా, రీ ఓపెన్ ఎక్కువ ఉన్న శాఖలపై ప్రత్యేక దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ శాఖకు వచ్చే దరఖాస్తులను కూడా నాణ్యతగా పరిష్కరించాలని ఆ శాఖ అధికారులకు సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, తాసిల్దార్లు, ఎంపీడీఓలు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆకతాయిలతో అధికారులకు ముప్పు

కోట్ల విలువ చేసే ఖనిజం స్వాగా ...

వాటాలు తెచ్చిన తంట.. రట్టుయిన గుట్టు.. కార్మికులపై కేసులు... అధికారులను రక్షించేందుకు ఆరాటం

రాజంపేట, మే 29 ప్రభాతవార్త :

మంగంపేట ముగ్గురాళ్ళ స్వాహా వ్యవహారం రోజుకో మలుపు తిరిగి అవినీతి అందలమేక్కుతుంది. సంస్థను కాపాడాల్సిన ప్రధాన అధికారులే ఈ అవినీతి ఆగాయిత్యానికి పాల్పడడంతో, అక్రమంగా అప్పుడప్పుడు తరలించి స్వాహా చేసే వ్యవహారం కొన్ని నెలల పాటు ఎవరి కంట పడకుండా సాగింది. దీంతో అధిక టన్నులు విలువైన ముగ్గురాయిని కోట్ల రూపాయల అక్రమ సంపాదనను కూడ గట్టుకొని దోచుకున్నట్లు తెలిసింది. అయితే ప్రధాన అధికారులకు, అక్రమార్కులకు మధ్య సారధిగా వ్యవహరించిన ఓ ఆకతాయితోనే అధికారులకు మొప్పు వాటిల్లినట్లు తెలుస్తుంది. దీంతో కొన్ని నెలల పాటు జరిగిన అక్రమతంతు ఆధాయాలు ఆకతాయితోనే బెడిచి కొట్టినట్లు తెలుస్తుంది. దీంతో కొన్ని నెలలుగా రహస్యంగా సాగిన అక్రమ ముగ్గురాయి తరలింపు గుట్టు రట్టై కొండేక్కి కూతేసింది. గత కొద్ది నెలలుగా అధికారులు, కింది స్థాయి చిన్న ఉద్యోగుల మధ్య ఈ అక్రమ దందా ఆక తాయి ద్వారా అందరి నోటా పడిందని, ప్రస్తుతం నిందితులు అనుకోక తప్పలేదు.ప్రస్తుతం అవినీతి ఎదుర్కొని పనిషమెంట్ కింద బదిలీ పై వెళ్లిన అధికారి గతంలో కూడా ఇంత కంటే పెద్ద స్థాయి అవినీతిలో కోరుకుపోయి ఇప్పటికి ఆ కేసునుంచి బయట పడనట్లే తెలుస్తుంది. ఆ అజాత వ్యక్తిని నమ్మే అధికారులు ఇరుకున్నట్లు తెలుస్తుంది. ఎ. పి. ఎం. డి. సి కొత్తగా ఎం.డి. స్థాయి నుంచి సి.పి.ఓ. స్థాయి వరకు ఎవరు నియమితులు అయినా మంగంపేట ఆక తాయి వెళ్లి శాలువ కప్పి దేవుని బొమ్మను బహుకరించి, మంగంపేట మెయిన్ నాయకుల పైన, కింది అధికారులపైన కొన్ని చాడీలు చెప్పి ఆ అధికారికి ఇన్ఫర్మార్‌గా వ్యవహరించి, పంచాయతీలోని నాయకులకు ఎం.డి. స్థాయి అధికారుల శఖ్యత లేకుండా చేసి బైరైటీస్ లావధేవీలకు సంస్థ యాజమాన్యం, భయ్యర్ల మధ్య విబేధాలు చోటు చేసుకున్న దాకలాలు ఎన్నో ఉన్నాయి. ఈ అజాత ఆకతాయి వ్యక్తి రెవిన్యూ లోకూడా ఇదే తంతు సాగించి రెవిన్యూ ద్వారా పంచాయతీకి జరగాల్సిన లాండ్ అక్విజేషన్ పనులు నిలిచిపోయిన దాకలాలు కూడా లేక పోలేదు. ఒక్క లేగ దూడ కోసం దొడ్డెడు ఆవులు చచ్చిన చందంగా ఆవ్యక్తిని నమ్మి చేరదీసిన పాపానికి అధికారులు, కింది స్థాయి కార్మికులు కు ఉద్యోగ మొప్పు తప్పదనే తెలుస్తుంది. ఈ ముగ్గురాళ్ళ అక్రమ తరలింపు వ్యవహారం లో కింది స్థాయి కార్మికులు పై కేసులు బనాయించి, పై స్థాయి అధికారులను కాపాడేందుకు సంస్థ యాజమాన్యం, పోలీస్ లు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు వదంతులు వున్నాయి. తీగలాగితే డొంక కదులు తున్న అక్రమ ముగ్గురాయి వ్యవహారం లో నీఖచ్చి గా పరిశీలనలు జరిగితే అసలు దొంగలకు శిక్షలు పడి సంస్థలో ఇలాంటి అవినీతి అక్రమాలకు చోటుండక పోవడమే కాకుండా అధికారులు మేల్కొని ఆక తాయిలాంటి వ్యక్తులు కు చోటు లేకుండా పోయి సంస్థకు మేలు కల్గి ప్రపంచస్థాయిలో ఉన్న మంగంపేట ముగ్గురాళ్ళ గని పేరు నిలుస్తుందని అందరు ఆశిస్తున్నారు.

హౌసింగ్ డిఇ సస్పెషన్

యర్రగుంట్ల, మే 29 ప్రభాతవార్త :

ఎర్రగుంట్ల జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టిన అధికారులు ఇండ్ల నిర్మాణాలు పూర్తిస్థాయిలో చేపట్టకపోయినా బిల్లులు మంజూరు కావడంపై ఇంతకు మునుపు సచివాలయ కమ్యూనిటీ సెక్రటరీలను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఇదే క్రమంలో ఈరోజు హౌసింగ్ డిఈ విజయబాబును సస్పెండ్ చేస్తూ హౌసింగ్ ఎండి ఉత్తర్వులు జారీ చేశారు.

హౌసింగ్ లక్ష్యాన్ని అధిగమించాలి

కలెక్టర్‌విజయరామరాజు

కడప, మే 29 ప్రభాతవార్త :

జిల్లాలో నిర్ణీత లక్ష్యం మేరకు.. జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ పనులను పూర్తి చేయాలని.. కలెక్టర్ విజయ్ రామరాజు క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సభాభవన్‌లో.. కేసి గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా, మౌర్య భరద్వాజ్, డిఆర్వో గంగాధర గౌడ్‌లతో కలిసి.. జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనుల పురోగతిపై.. నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, హౌసింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పేదలకు ఇళ్ళ పథకంలో భాగంగా చేపడుతున్న.. గృహ నిర్మాణ పనులను నిర్దేశిత లక్ష్యం మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు. మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు లక్ష్య సాధన కోసం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి వారం ప్రగతి నివేదికలు అందజేయాలన్నారు. ప్రయారిటీ బిల్డింగుల పనుల నిర్వహణలో.. వారానికి నిర్దేశించిన టార్గెట్ ను పూర్తి చేయగలిగితేనే.. పూర్తి స్థాయిలో లక్ష్యాలను అధిగమించగలమన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం (జిజిఎంపీ) కార్యక్రమం ద్వారా పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను లక్ష్యం మేరకు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. నాడు-నేడు పనుల్లో భాగంగా చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనుల నిర్వహణపై సంబందిత ఇంజనీరిగా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామ వార్డు సచివాలయల్లో బయోమెట్రిక్ హాజరు ప్రక్రియ సక్రమంగా జరగడం లేదని.. ఇకమీదట అటెండెన్స్ నిర్వహణలో వంద శాతం నమోదు కావాలని ఎంపిడివోలు, కమీషనర్లను ఆదేశించారు. అలాగే "ఏపీ సేవా" సర్వీసులను సక్రమంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. "కళ్యాణమస్తు" పథకంకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను వెంటనే.. పరిశీలించి పూర్తి చేయాలన్నారు. అలాగే పన్నుల వసూళ్లు, హౌసింగ్, జగనన్న విద్యాదీవెన పథకాలకు సంబంధించి ఇకైపైసి ప్రక్రియను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప, బద్వేలు, పులివెందుల, జమ్మలమడుగు ఆర్డిఓలు ధర్మ చంద్రారెడ్డి, వెంకట రమణ, వెంకటేష్, శ్రీనివాసులు, వివిధ శాఖలకు చెందిన నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.

అంతర్‌జిల్లా దొంగ అరెస్ట్

రూ.9లక్షల విలువ చేసే బంగారం, వెండి స్వాధీనం

నిందితుని అరెస్ట్ చూపుతున్న డిఎస్పీ

మదనపల్లెక్రైం, మే 29 ప్రభాతవార్త :

అంతర్‌జిల్లా దొంగను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మదనపల్లె డిఎస్పీ కేశప్ప, సిఐ మురళీకృష్ణలు తెలిపారు. దొంగ నుంచి రూ. 9లక్షల విలువ చేసే బంగారం, వెండిని స్వాధీనం చేసుకున్నారు. డిఎస్పీ, సిఐల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మదనపల్లె పట్టణం చీకలగుట్ట గౌతమీనగర్‌కు చెందిన లేట్ క్రిష్ణ కుమారుడు కావడి సోమశేఖర్ (26) తాళం వేసిన ఇళ్లలో దొంగతనం చేసేవాడు. ఇతను గతంలో 15 కేసుల్లో ముద్దాయిగా వున్నాడు. బెయిల్‌పై వున్న ఇతను మదనపల్లె టూటౌన్, తాలుకా, పీలేరు, కలికిరి, కదిరి పోలీస్‌స్టేషన్ల పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడ్డాడు. ఇతను దొంగతనం చేసిన రామరావుకాలనీలో నివాసం వున్న భార్యశేషాబాయి, శేషాబాయి చెల్లెలు దేవదానమ్మ, సాయికిరణ్ పేర్లతో ముత్తూట్ ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టి వచ్చిన డబ్బును సమానంగా పంచుకునేవారు. ఈ నెల 28వ తేది సాయంత్రం చౌడేశ్వరి సర్కిల్ వద్ద సోమశేఖర్ బంగారం, వెండి తీసుకెళ్లుతున్నట్లు సమాచారం రావటంతో సిఐ అదేశాల మేరకు ఎస్ఐ లోకేష్‌రెడ్డి, సిబ్బంది వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 156.7 గ్రాముల బంగారం, 243 గ్రాముల వెండిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో నిందితులైన సాయికిరణ్ మద్యం కేసులో రిమాండ్‌లో వున్నాడని, అతన్ని పోలీస్‌కస్టడీ కోసం కోర్టులో పిటిషన్ వేయనున్నట్లు డిఎస్పీ, సిఐలు తెలిపారు. ఇద్దరు మహిళలు పరారీలో వున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ, సిఐలు మాట్లాడుతూ ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు తమకు సమాచారం ఇవ్వాలన్నారు. అలా

నూతన ఎస్ఐకి అభినందనలు తెలిపిన సర్పంచ్ నాగార్జునాచారి

వీరబల్లి మే 29, ప్రభాతవార్త

ఇటీవల నూతనంగా యస్ఐగా పదవీ భాధ్యతలు చేపట్టిన చంద్రమెహన్‌ను సోమవారం మాట్లి సర్పంచ్ నాగార్జునాచారి. స్థానిక పోలీస్ స్టేషన్‌లో కలసి అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వీరబల్లి మండల ప్రజలు, నాయకులు మంచివాళ్ళని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తమ విధులు నిర్వాహస్తూ ప్రజలకీ తమ వంతు సహాయ సహకారాలు అందుంచి సేవ చేయాలని చెప్పారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని అన్నారు. ఏమైనా సమస్యలు వచ్చునప్పుడు సమ రస్యంగా పరిష్కరించాడమే కాకుండా ఇరువర్గాల వారిని విచారించి న్యాయం చేయాలని కోరారు.

హజరత్ మాన్‌ఫీర్ సయ్యద్ మస్తాన్‌షా ఖాదరీ దర్గా ఉరుసు

రామసముద్రం మే 29, ప్రభాతవార్త

రామసముద్రం గాంధీ నగర్ నందు హజ్రత్ మాన్ఫీర్ సయ్యద్ మస్తాన్ షాఖాదరి దర్గాలో, ఆదివారం సోమవారం వారం గంధం మరియు ఉరుసు వైభవంగా జరిగింది,దర్గాను బెంగళూరు నుండి పలు రకాల పుష్పలు తెచ్చి దర్గాను అలంకరణ చేశారు, విద్యుత్ దీపాలంకరణ, చేశారు దర్గా,ఉరుసులో కర్ణాటక కు చెందిన ప్రముఖ ఖవ్వాలి గాయకుడు అంజద్ చిప్తి,ముంబాయి కి చెందిన మొయిన్ నాజ్ ఆధ్వర్యంలో ఖవ్వాలి నిర్వహించడం జరిగింది, ఖవ్వాలి తిలకించిందానికి కర్ణాటక, తమిళనాడు నుండి,మతపెద్దలు, ముస్లిం సోదరలు, హాజరు అయ్యారు, ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, హజరత్ మాన్ఫీర్ సయ్యద్ బ్రహాన్ షాఖాధరీ, సయ్యద్ షా ఖాదర్, ఇర్ఫాన్ ఖాధరీ, ఇంతియాజ్, హర్షద్, అస్లాం షా, గఫార్ షా పాల్గొన్నారు

చంద్రబాబు అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బైకు ర్యాలీ

ప్రొద్దుటూరు మే 29, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు మంజూరు చేసిన ఒక సెంటు స్థలం శవాన్ని పూడ్చడానికి తప్ప ఇంటి నిర్మాణానికి పనికిరాదన్న చంద్రబాబు అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వ ర్యంలో సోమవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఆయన స్థానిక రామేశ్వరం ముక్తి రామ లింగేశ్వర స్వామి దేవాలయంలో పూజలు చేసిన అనంతరం అక్కడినుండి వన్ టౌన్ సర్కిల్ గాంధీ రోడ్డు శివాలయం రోడ్డు మైదుకూరు రోడ్డు మీదుగా కొత్త బస్టాండ్ చేరుకొని తిరిగి మైదుకూరు రోడ్డు లోని డాక్టర్ వైయస్సార్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగించారు అనంతరం వైయస్సార్ విగ్రహానికి పూలమాల ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లా డుతూ పేద ప్రజలను అగౌరవపరుస్తూ కించపరిచే విధంగా చంద్రబాబు వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. మానవతా విలువలతో పేద ప్రజలను గౌరవించాలి తప్ప కించపరచకూడదన్నదే వైసిపి అభిమానం అన్నారు పేదలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను చంద్రబాబు విరమించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు పార్టీ అధ్యక్షులు కన్వీనర్లు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విశ్వసనీయతలేని చంద్రబాబు హామీలు నీటి మూటలే

ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు మే 29, ప్రభాతవార్త

గత టిడిపి పాలనలో చంద్రబాబు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని తిరిగి అధికారం చేపట్టేందుకు చంద్రబాబు ఇస్తున్న హామీలు నీటి మూటలేనని మరోసారి ప్రజలను మభ్యపెట్టి మోసం చేసే ప్రయత్నం అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యా లయం చైర్పర్సన్ ఛాంబర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 27 28న జరిగిన మహానాడు సభలో టిడిపి నాయకుల అసభ్యకరమైన వ్యాఖ్యలతో బూతు నాడుగా మార్చారని అభిప్రాయపడ్డారు. మహానాడులో చంద్రబాబు తిరిగి అధికారం చేపట్టడం కోసం అబద్ధపు హామీలతో మినీ మేని ఫెస్టోను విడుదల చేశారని విమర్శించారు. మహిళల కోసం తల్లికి వందనం పేరుతో సంవత్సరానికి 15వేలు, ఆడబిడ్డ నిధి కింద ప్రతినెల 1500 ఆర్థిక సహాయం, రైతులకు ప్రతి సంవత్సరం 20 వేల ఆర్థిక సహాయం ప్రతి సంవ త్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం మహిళలు చార్జీ లేకుండా బస్సు లలో ప్రయాణం పేదవాడిని ధనవంతులు చేయడమే లక్ష్యం ప్రతి ఇంటికి త్రాగు నీరు, బీసీ రక్షణ చట్టం, నిరుద్యోగ భృతి ప్రతినెల 3వేలు లాంటి అబ ద్ధపు హామీలను ఇచ్చి ప్రజలను ఎన్నాళ్లు మోసం చేస్తావని ఆయన ప్రశ్నిం చారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలతో రాష్ట్రం మరో శ్రీలంకగా మారుతోందన్న చంద్రబాబు వ్యాఖ్యలపై ఆయన విరుచుక పడ్డారు. జగన్ సంక్షేమ పథకాలు అమలు చేస్తే రాష్ట్రం మరో శ్రీలంక, చంద్ర బాబు అమలు చేస్తే పేదలు ధనికులు అవుతారా అని నిలదీశారు. వీటన్నిం టిపై యువగలం పేరుతో ప్రొద్దుటూరులో పాదయాత్ర చేస్తున్న లోకేష్ ప్రజ లకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

వలంటీర్లకు వందనం కార్యక్రమం

ఎర్రగుంట్ల మే 29, ప్రభాతవార్త

సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న వాలంటీర్లకు రాష్ట్ర ప్రభుత్వం తరపున స్థానిక మున్సిపల్ చైర్మన్ ఛాంబర్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ ఎం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా పని చేస్తున్న వాలంటీర్ల సేవలు అభినంద నీయమని వారి సేవలను కొనియాడారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజలకు నేరుగా ప్రభు త్వ పథకాలు అందజేశారని అందుకే వాలంటీర్లు చేస్తున్న సేవను గుర్తించిన ప్రభుత్వం వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డితో పాటు ఆర్వో గంగిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళకు రక్తదానం

ప్రొద్దుటూరు మే 29, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు జీవవాని అనే మహిళకు అవసరమైన ఓ పాజిటివ్ రక్తం ను రెండవ పట్టణ సీఐ డ్రైవర్ జాకిర్ దస్తగిరిలు రక్తదానం చేసినట్లు డొక్కా సీతమ్మ అన్నదాన రక్తదాన మరియు రక్తదాన సేవాసమితి పర్యవేక్షకుడు గంజి సురేష్ కుమార్ తెలిపారు. మహిళకు ఓ పాజిటివ్ రక్తం అవసరం ఉందని సంస్థను సంప్రదించగా స్పందించిన సంస్థ నిర్వాహకులు మీడియా గ్రూప్‌లో చేసిన పోస్ట్ కు స్పందించి 2 యూనిట్ల ఓ పాజిటివ్ రక్తాన్ని దానం చేసి ఆ మహిళను అత్యవసర స్థితినుండి కాపాడిన వీరిద్దరికి డొక్కా సీతమ్మ,అన్నదాన రక్తదాన సేవాసమితి తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

మొదటి అదనపు జడ్జికి బార్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు

కడప మే 29, ప్రభాతవార్త

కడప కోర్టులో మొదటి అదనపు జిల్లా జడ్జిగా పనిచేసిన సీ. ఎన్ మూర్తి విశాఖపట్నంకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా కడప బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం బార్ హాలులో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జీవి రాఘవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వీడ్కోలు సభలో న్యాయమూర్తి నీ ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. రెండేళ్ల పాటు పనిచేసిన తనకు న్యాయవాదులు ఎంతో సకరించారని ఈ సందర్భంగా జడ్జి మూర్తి పేర్కొన్నారు. న్యాయవాదులు కేసుల పరిష్కరానికి సకరించడం పట్ల ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విశాఖపట్నంకు బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తికి బార్ అధ్యక్షులు రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ కార్యవర్గం తోపాటు సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి... : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు మే 29, ప్రభాతవార్త

ప్రజా సేవ కోసమే తాను రాజకీయాల్లోకి ప్రవేశించానని పదవి కోసం కాదని పేద ప్రజలతో ప్రయాణం చేయడమే ముఖ్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ భవనంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేములపల్లి లక్ష్మీదేవి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మున్సిపల్ సాధారణ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ అజెండాలో పదవ అంశంగా చేర్చిన పట్టణ నిరుపేద ప్రజల ఆకలి తీర్చాలన్న సదుద్దేశంతో ఉచిత అన్నదాన శిబిరం ఏర్పాటు చేయుటకు కొర్రపాడు రోడ్డు లోని పెట్రోల్ బంకు పక్కన ఉన్న స్థలం లీజు విషయంపై ఆయన స్పందించారు. మున్సిపల్ కౌన్సిల్ తీర్మాణం మేరకు నిబంధనల ననుసరించి లీజ్ చెల్లిస్తామని తెలిపారు. గుడి, దర్గా, మసీదు, చర్చి నిర్మాణాలకు విరాళాలు అంద జేశా మన్నారు. మున్సిపల్ సాధారణ సమావేశంలో అజెండాలో పొందుపరిచిన అజెండాలోని ఆరు అంశాలకు చెందిన పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. మూడు కోట్లతో అభివృద్ధి చేస్తున్న గాంధీ పార్కు త్వరలో ప్రారంభించినునట్లు, ప్రజలకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. నాలుగో వార్డ్ కౌన్సిలర్ వరికూటి ఓబుల రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో కుక్కల బెడద పెరిగిందని చిన్నపిల్లలపై దాడులు చేస్తున్నాయని తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే చాలా ఏళ్లుగా ఈ సమస్య ఉందని దీర్ఘకాలిక ప్రణాళికతో నివారించేందుకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు 17వ వార్డు కౌన్సిలర్ చింత కుంట సరిత మాట్లాడుతూ తన వార్డులోని పలు సమస్యలపై దరఖాస్తు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు స్పందించిన అధికారులు తక్షణమే సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఒకటవ పట్టణ సీఐ రాజారెడ్డి రెండవ పట్టణ సీఐ ఇబ్రహీం పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

చంద్రన్నకు పాలాభిషేకం చేసిన తెదేపా రాష్ట్ర మహిళా నాయకురాళ్లు..

కడప వైద్యవిభాగం, మే 29, ప్రభాతవార్త:

మాజీ సీఎం తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు సోమవారం తెదేపా కార్యాలయంలో తెదేపా రాష్ట్ర మహిళా నాయకురాలు ఝాన్సీ నగర అధ్యక్షులు సునీత ప్రణతి చంద్ర బాబు నాయుడు చిత్రపటానికి పాలా భిషేకం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెదేపా ప్రభు త్వం నారా చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో మహిళలకు ఎంతో ప్రాధా న్యత ఇస్తున్నట్లు ఉందని తెలిపారు. మహిళలు ప్రయాణం చేయాలంటే ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా వెళ్లవచ్చన్న దాన్ని రాష్ట్ర మహిళలు హర్షిస్తున్నారన్నారు. గతంలో కూడా చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు మహిళలకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన ఘనత నారా చంద్రబాబునాయుడు ఇదేనని తెలిపారు. మంచి కార్యక్రమం మహిళల కోసం మహాశక్తి కార్యక్రమాన్ని తీసుకురావడం ప్రతి మహి ళల జీవితాల్లో వెలుగులు నింపుతు అండగా నిలుస్తూ మహిళల బతుకులకు భరోసా ఇచ్చారన్నారు. ఆడబిడ్డ నిధి కింద రూ.1500 ఇవ్వడం మంచి పరిణామమన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మహిళలపై గ్యాస్ ధర బాదుడే బాదుడు అన్న రీతిలో ఉందని తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ఇటువంటి మంచి కార్యక్రమాలు చేసినట నారా చంద్రబాబు నాయుడును వచ్చే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించి రాష్ట్రంలో తెదేపా పాలన అధికారంలోకి తీసు కొస్తా రని వారు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా తెదేపా నగర మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలలో అమీర్‌బాబు

కడప వైద్యవిభాగం, మే 29, ప్రభాతవార్త:

ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా రాజమండ్రిలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో కడప నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కోయిలకుంట్ల శ్రీనివాసులు అలియాస్ నభీకోట శ్రీనివాసులు, తెదేపా కడప నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, కడప జిల్లా తెదేపా బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బుర్రి రెడ్డయ్య యాదవ్, తెదేపా కడప నగర యూత్ ప్రెసిడెంట్ మేకల వెంకటేష్ యాదవ్, తెదేపా రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొమ్మలపాటి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

బాసట స్వచ్ఛంద సేవా సంస్థకు మధర్ థెరిసా నేషనల్ అవార్డు-2023

కడప వైద్యవిభాగం, మే 29, ప్రభాతవార్త:

బాసట స్వచ్ఛంద సేవా సంస్థ చేసిన సేవా కార్యక్రమాలు గుర్తించి బాసట సభ్యుడు కె.ఈశ్వరయ్య ఢిల్లీలో ఆంధ్ర అసోసియేషన్ నందు ఆయనకు ఢిల్లీలో మధర్ థెరిస్సా నేషనల్ అవార్డు - 2023 అవార్డుతో సత్కరించడం జరిగింది. ఢిల్లీలో సెంట్రల్ ఇన్‌కంట్యాక్స్ కమిషనర్ అయిన ప్రీత హరిట్ చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది.

నంద్యాల జిల్లా ఎద్దులకు ప్రథమ బహుమతి

చాపాడు మే 29, ప్రభాతవార్త

మండలంలోని రాజు వారి పేట గ్రామంలో ఆది , సోమ వారాలలో శ్రీ అభయాంజనేయ స్వామి 14 వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమ వారం న్యూ కేటగిరికి చెందిన ఎద్దులకు బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఇందులో నంద్యాల జిల్లా, పి ఆర్ పల్లి, చిన్న కానాల, గుండం రెడ్డి చిన్నారెడ్డి, శివకోటి యాదవ్ ఎడ్ల జత3687,03 అడుగులు లాగి ప్రథమ బహుమతి 50,000 వేల రూపాయలు గెలుపొందగా, కడప జిల్లా మైదుకూరు టౌన్ కుర్ర వెంకటేష్ యాదవ్ కు చెందిన ఎడ్ల జత 36 21.02 అడుగులు లాగి ద్వితీయ బహుమతి,40,000 వేల రూపాయలు, కడప జిల్లా బాలయ్య గారి పల్లె గ్రామానికి చెందిన నంద్యాల విష్ణువర్ధన్‌రెడ్డికి చెందిన ఎడ్ల జత, 3300 అడుగులు రాత్రి దూలం లాగి తృతీయ బహుమతి,30,000 వేల రూపాయలు, అదేవిధంగా వరుసగా, నాలుగు, ఐదు ,ఆరు ఏడు, బహుమతులు అందజేసినట్లు కార్యనిర్వాహకులు తెలిపారు .

శంకరయ్య సంతాప సభ సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ

ఓబులవారిపల్లె, మే 29, ప్రభాతవార్త:

ఓబులవారిపల్లె మండలం మంగం పేట గ్రామ నివాసి ప్రముఖ సీపీఐ సీనియర్ నాయకులు మంగం పేట మాజీ సర్పంచ్ చౌడవరం శంకరయ్య పెద్దకర్మ సంతాప సభను పార్టీలకతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కుటుంబ సభ్యులు కుమారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30వ తేదీ పెద్దకర్మ 31వ తేదీ 9 గంటలకు విందు కార్యక్రమాలు, జూన్ 2వ తేదీ సంతాప సభ స్తూపం ఆవిష్కరణ, 3న విగ్రహ ఆవిష్కరణకు పలువురు ప్రముఖులు, నాయకులు, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, ఏపీ ఎండీసీ ఎండీ వెంకటరెడ్డి, స్థానిక వైసీపీ నాయకులు హరినాథ్‌రెడ్డి, వెంకట రమణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, గుళ్ల శ్రీనివాసులు, చంద్ర మోహన్, అణువులు గుండం గల్లా నారాయణ, సర్పంచ్ ఎంపీటీసీ సభ్యు లు హరిబాబు, సీపీఐ నాయకులు హాజరై సంతాప సభను విగ్రహావిష్కరణలను విజయ వంతం చేయాలని వారు కోరారు.

ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి..

ఓబులవారిపల్లె, మే 29, ప్రభాతవార్త:

మండలంలో ఉన్న రెవెన్యూ పరమైన ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించి పరిష్కార మార్గాలు చూపాలని తహసీల్దార్ పీర్ మున్నీ సూచించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా ఆమె వీఆర్వోలతో సమావేశమై పలు సమస్యల పట్ల స్పందించారు. ఎక్కువగా భూమి కొలతలు, ముటేషన్, నేషనల్ హైవే పనులు, జెడ్‌హెచ్‌డీసీ భూములకు సంబంధించిన భూ సర్వే పనులు వేగవంతం చేసి రికార్డుల మేరకు ఎవరికి ఎంత భూమి ఉంది, వాటి సర్వే నెంబర్లు రికార్డుల మేరకు అర్హులందరికీ భూములు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తమకు తెలిపితే పై అధికారుల సూచనల మేరకు సానుకూలంగా చర్యలు తీసుకుని భూ సమస్యల పరిష్కారానికి మార్గాలు చూపుతామన్నారు. కార్యక్రమంలో డీటీ రామ్మోహన్, ఆర్ఐ రామ్మోహన్, సీనియర్ అసిస్టెంట్ సదానంద, వీఆర్వోలు పెంచలయ్య, హరిప్రసాద్, రామకృష్ణ, శ్రీనివాసులు, శివప్రసాద్, వెంకట కృష్ణయ్య, అంబారం శ్రీని వాసులు, ప్రమీల, మనోహర్, నరసింహులు, మనికంత, సర్వేయర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

పెండ్లిమర్రి, మే 29, ప్రభాతవార్త:

మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం వాలంటీర్లకు వందన సభ సోమవారం ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్, ఎంపీపీ వరలక్ష్మీల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లా డుతూ ప్రతి వాలంటీరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరవేయడంలో కృషి చేస్తున్నారని వారికి పేరు పేరునా ధన్యవాదాలని తెలిపారు. సీఎం జగన్ అమలు పరిచిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేస్తున్న వాలంటీర్లను ఏమేరకు పథకాలు అందుతున్నాయని అర్హులకు న్యాయం జరగాలని వారికి సూచించారు. అనంతరం వాలంటీర్లకు శాలువా కప్పి మెమెంటోలు అందించి ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్, ఎంపీపీ వరలక్ష్మీ, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, తహసీల్దార్ ఉదయ్ భాస్కర్‌రాజు, పెండ్లిమర్రి సర్పంచ్ నాగమల్లారెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

రైల్వేకోడూరుకు చేరిన దస్తగిరి పంచాయతీ

ఓబులవారిపల్లె, మే 29, ప్రభాతవార్త:

వివేకానందరెడ్డి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ జైలుకు వెళ్లి వచ్చిన దస్తగిరి పంచాయతీ కోడూరుకు చేరింది. సినిమా ఫక్కీని తలపించే విధంగా రైల్వేకోడూరు పోలీసుస్టేషన్‌కు కూతవేటు దూరంలో ఖాదర్‌వల్లీకి మూడు ఇళ్లు అగ్రిమెంటు పత్రాలు, రికార్డులు ఉన్నాయనే ఉద్దేశంతో ఖాదర్‌వల్లీకి అండగా అక్కడ ఓ రైతుకు సంబంధించిన మూడు ఇళ్ల షాపులకు తాళాలు వేసి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. వెంటనే రైల్వేకోడూరు పోలీసులకు సమాచారం అందించి స్థానిక వైసీపీ నాయకులు, పెద్దలు జోక్యం చేసుకొని వాటి రికార్డులు పూర్తి వివరాలు తెలుసుకొని నిజమైన హక్కుదారులుంటారో పెద్దల సమక్షంలో న్యాయబద్ధంగా పెద్దలు, పోలీసుల సమక్షంలో విచారణ జరిపి నిజమైన అర్హులకు అందేలలా చూస్తామని కోడూరు పంచాయతీలో జోక్యం చేసుకోవద్దని మందలించినట్లు విశ్వసనీయ సమాచారం. కోడూరులో దాదాగిరి చేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా పెద్దలు జోక్యంతో దస్తగిరి వెనుదిరిగినట్లు జోరుగా ప్రచారం సాగుతోంది.

ఉర్దూ బాషాభివద్ధి ధ్యేయం కావాలి

ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్

పీలేరు, మే 29 ప్రభాతవార్తః

ఉర్దూ సాహిత్యం, భాషాబివద్ధి ఉర్దూ అకాడమి ఉద్యోగుల ధ్యేయం కావాలని ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. సోమవారం స్థానిక ఉర్దూ అకాడమి గ్రంథాలయాన్ని ఆయన తనికీచేశారు. ఈసందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ గ్రంథాలయ నిర్వహణలో సమయపాలన పాటించాలని, గ్రంథాలయంలో పాఠకుల సంఖ్యను పెంచాలని సూచించారు. ఎంపీ మిథున్ రెడ్డి అందించిన రూ.2లక్షలు ఆర్థికసహాయంతో గ్రంథాలయంలో సమకూర్చిన విలువైన పుస్తకాలను పాఠకులు, విద్యార్థులు వినియోగించుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. రాష్ట్ర ఉర్దూ అకాడమి ద్వారా మరిన్ని విలువైన పుస్తకా లు, ప్రధానంగా పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను, ఫర్నీచర్‌ను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరు పట్ల సంతప్తి వ్యక్తం చేశారు. ఈకార్ యక్రమంలో గ్రంథాలయ అధికారిని నసీబ్‌జాన్, సిబ ంది సలీంమాలిక తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారును సన్మానించిన ఆటో యూనియన్ కార్మికులు

పీలేరు, మే 29 ప్రభాతవార్తః

స్థానిక తహశీల్దారు కార్యాలయంలో నూతనంగాబాధ్యతలు చేపట్టిన తహశీల్దారు ధనుంజయులును బిస్మిల్లా ఆటోయూనియన్‌అధ్యక్షులు బోదేషావలి, కార్మికులు సోమవారం దుశ్శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బోదేషావలి, ఆతికా షఫీవుల్లా, సుబ్బారావు, రాజేంద్రబాబు, శీను, వెంకటేష్, శీను, పాండు పాల్గొన్నారు.

చంద్రబాబు హామీలు ప్రజలను మభ్యపెట్టేందుకే..

కడప కార్పొరేషన్, మే 29, ప్రభాతవార్త:

తెదేపా నిర్వహించిన మహానాడు సాక్షిగా ప్రతిపక్ష నేత చంద్రబాబు మభ్యపెట్టేలా మాయ మాటలు మాట్లాడారని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అప్జల్‌ఖాన్ అన్నారు. సోమవారం వైసీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరిచిన చరిత్ర చంద్రబాబుకు లేదన్నారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన కిలో రెండు రూపాయలు బియ్యం పథకాన్ని మద్యపాన నిషేధాన్ని ఎత్తేశారని, 2014 ఎన్నికలకు ముందు 600 హామీలను ఇచ్చినా ఏ ఒక్కటీ అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. రుణమాఫీ చేస్తామని, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి అంటూ అన్ని వర్గాల ప్రజల ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చాక ఏ ఒక్కరికి న్యాయం చేయలేదన్నారు. ఇప్పుడు మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయని ఉచితంగా సిలిండర్లు ఇస్తానని అనేక వాగ్దానాలతో ప్రజలను మళ్లీ మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని చంద్రబాబు ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజలు వాటిని నమ్మేందుకు సిద్ధంగా లేరని, ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీని మెజార్టీతో గెలిపిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

తహశీల్దారుకు సమస్యలపై విన్నవిస్తున్న సర్పంచి

పీలేరు, మే 29 ప్రభాతవార్తః

స్థానిక చిత్తూరు మార్గంలో నూతనంగా వాటర్‌పైపులైన్‌ను కౌసర్ మసీదు వీధి వరకు వేయించారు. పంచాయతీలోని రెవెన్యూ సమస్యలు గురించి తహశీల్దారు ధనుంజయలుకి విన్నవించిన సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా మరియు గ్రామస్తులు, అలాగే కట్టుకాలువ వీ

ప్రతి నెలా 1వ తేదీనే జీత భత్యాలు చెల్లించేలా చట్టం చేయాలి

– సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

లక్కిరెడ్డిపల్లె, మే 29, ప్రభాతవార్త:

ప్రజాస్వామ్య పద్ధతిలో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన దశల వారి రిలే నిరాహారదీక్షలలో భాగంగా సోమవారం లక్కిరెడ్డిపల్లె తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏపీజీఈఏ లక్కిరెడ్డిపల్లి తాలూకా కార్యవర్గ సభ్యులు రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జిల్లా అధ్యక్షుడు వై.శ్రీనివాసులురెడ్డి, జిల్లా కార్యదర్శి గురుప్రసాద్ పాల్గొ న్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గం ఇచ్చిన పిలుపు మేరకు ఏపీ ప్రభుత్వ ఉద్యోగులు, ఉద్యోగ ఉపాధ్యాయ, కాంట్రాక్ట్, కార్మిక, పెన్షనర్ల, సీపీఎస్ ఉద్యోగులు, గ్రామ వార్డు సచివాలయ అన్ని సంఘాల మద్దతు తో ఉద్యోగులు అందరూ కలిసి రిలే నిరాహారదీక్షలు చేపడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఏపీ ఉపాధ్యాయ సంఘం అధ్య క్షులు రమణా రెడ్డి, ఏపీజీఈఏ జిల్లా ఆర్థిక కార్యదర్శి సుధాకర్ రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు రెడ్డి నాయక్, రాయచోటి అధ్యక్షుడు సాయికుమార్, విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షుడు రాజా, లక్కిరెడ్డిపల్లి అధ్యక్షుడు తిమ్మారెడ్డి, తాలూకా కార్యదర్శి దేవేంద్రారెడ్డి, అపాస్ నరసిం హులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

2023 బదిలీల నుంచి మినహాయించాలి

కడప ఎడ్యుకేషన్, మే 29, ప్రభాతవార్త:

తాజా బదిలీలల్లో 2015 బదిలీ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీవీ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమావేశం కడప లోని ఆర్ట్స్ కాలేజీ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి సీవీ ప్రసాద్ మాట్లాడుతూ పూర్తిగా 8 సంవత్సరాలు నిండకముందే బలవంతంగా బదిలీ చేయడం అన్యాయమన్నారు. కావున రాష్ట్ర విద్యాశాఖ వెంటనే చర్యలు చేపట్టి 31 అక్టోబరు 2023 కంటే ముందు బదిలీ అయిన వారికి మాత్రమే లాంగ్ స్టాండింగ్ నిబంధనలను వర్తింపజేయాలని కోరారు. పాత పాయింట్లు చెల్లించడంలో ఉన్న అసంబద్ధాలను తొలగించాలని కోరారు. న్యాయపరమైన చిక్కులకు తావు ఇవ్వవద్దన్నారు. 2015 బదిలీ బాధిత ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, గౌస్, దేవదాస్, విజయుడు మాట్లాడుతూ 2015 బదిలీ ఉపాధ్యాయులను లాంగ్ స్టాండింగ్ నుంచి మినహాయించి న్యాయం చేయాలని కోరారు. దీనికి పూర్తి 8 సంవత్సరాల కాలాన్ని పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో బదిలీల్లో తీవ్ర నష్టానికి గురి కావాల్సి వస్తుందన్నారు. కలెక్టర్, ఆర్‌జేడీ, డీఈవోలకు వినతిపత్రాల సమర్పణ. సమావేశానంతరం 2015 బదిలీ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలంటూ 2015 బాధిత ఉపాధ్యాయులు కలెక్టర్, ఆర్‌జేడీ, డీఈవోలకు వినతి పత్రాలు సమర్పించారు. తాజా బదిలీల నుంచి ఉపశమనం కల్పించాలని వినతి పత్రంలో కోరారు. లేనిపక్షంలో కటాఫ్ డేట్ 31 అక్టోబరు 2023కు మార్చి బదిలీల నుంచి తప్పించాలని కోరారు.

వక్ఫ్‌బోర్డు స్థలాల్లో బోర్డు అనుమతులు లేకుండా విద్యుత్ సరఫరా ఇవ్వరాదు

ప్రొద్దుటూరు అర్బన్ మే 29, ప్రభాతవార్త

వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడాలని ఇన్సాఫ్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు విద్యుత్ శాఖ ఇంజనీర్ శిరీషని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి యన్ షరీఫ్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు పరిధిలోని వక్ఫ్ బోర్డు ఆస్తులను చాలా చోట్ల ఆక్రమణలు జరిగాయని ఆయన అన్నారు. కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని మోడంపల్లి గ్రామపొలంలో చాలా చోట్ల వక్ఫ్ భూములు కలవని వీటిలో చాలా వక్ఫ్ భూములు ఖబ్జా అయ్యాయని ఆయన అన్నారు వీటిని కొందరు ఆక్రమణదారులు ఆక్రమిస్తూ ఇంటి నిర్మాణములు వానిజ్య సముదాయముల నిర్మాణములు చేపడుతున్నారని ఈ వక్ఫ్ బోర్డు భూములకు వక్ఫ్ బోర్డు ఎలాంటి అనుమతులు లేకుండా తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో రిజిస్ట్రేషన్లు చేపించుకొని వక్ఫ్ భూములను అమ్ముకుంటూ కోట్ల రూపాయలు సంపాదించు కుంటున్నారన్నారు. ముస్లింలకు చెందిన వక్ఫ్ భూములు ఆక్రమణ నేరమని వక్ఫ్ చట్టం సుప్రీంకోర్టు తీర్పు చాలా స్పష్టంగా వున్నా కొందరు ఆక్రమణ దారులు వక్ఫ్ చట్టం సుప్రీం కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా వక్ఫ్‌బోర్డు ఆస్తులను ఆక్రమిస్తున్నారన్నారు. ఈవిధంగా ముస్లిం మైనార్టీల అభివృద్ధికి ఆటంక పరుస్తున్నారని ఆయన అన్నారు వక్ఫ్ భూములు ముస్లిం మైనార్టీలకు చెంది న వక్ఫ్ బోర్డు భూముల నుండి వచ్చే ఆదాయాన్ని ముస్లింల అభివృద్ధికి కేటా యించాలని దేశ విదేశాలకు వలసలు వెళ్లే వారిలో ఎక్కువ శాతం ముస్లిం మైనార్టీలో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ భుజములను పరిరక్షణ కొరకు వక్ఫ్ బోర్డుతోపాటు 12 ఉన్నత శాఖలకు అధికారాలు ఇవ్వడం జరిగింది కావున తమరు వక్ఫ్ బోర్డు అనుమతులు లేకుండా విద్యుత్ సరఫరా చేయరాదని వక్ఫ్ బోర్డు భూములలో ఇచ్చిన విద్యుత్ మీటర్ల తొలగించాలన్నారు. కార్యక్రమంలో ఇన్సాఫ్ కౌన్సిల్ సభ్యులు బాబా ఫకృద్దీన్, బాష, మస్తాన్, మాబ్బాష, చిన్న బాష, సర్దాం, మహ మ్మద్, హుసేన్ పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం సాధ్యం

బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్

ప్రొద్దుటూరు మే 29, ప్రభాతవార్త

పేదోడిని ధనికుని చేయడమే లక్ష్యంగా రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం టిడిపి తోనే సాధ్యమని బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణు గోపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ఈనెల 27 28 జరిగిన మహానాడులో టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమానికి ప్రజల భాగ స్వా మ్యంతో పూర్ టు రిచ్, తెలుగింటి ఆడపడచుల కోసం ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం, ఇంటింటికి నీరు, యువత కోసం నిరుద్యోగ భృతి, పరిశ్రమలు కంపెనీల ద్వారా లక్షలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు సంవత్సరానికి 20 వేలు ఆర్థిక సహాయం ముఖ్యంగా బిసి సామాజికవర్గాలపై జరుగుతున్న దాడులను నిరోధించడానికి బిసిలకు వెన్నుదన్నుగా బిసి రక్షణ చట్టం అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. రాష్ట్ర ఆర్థిక అభ్యున్నతికి నిర్దిష్ట మైన రూపకల్పన చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్నివర్గాలు ఆనంద పడేలా అభివృద్ధితో కూడిన సంక్షేమపథకాల మొదటి ప్రణాళికను టిడిపి నాయకుల, కార్యకర్తల, నందమూరి అభిమానుల హర్ష ధ్వానాల మధ్య ప్రకటిం చడం సంతోషకరమన్నారు. జగన్ నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వం మహానాడుకు వెళ్ళకుండా ఎన్నో అడ్డంకులు, ఆటంకాలు సృష్టించినా ప్రతి కార్యకర్త చేరుకున్న అదే సభలో నిన్నటిదినం తాముకూడా వుండడం ఎంతో గర్వ పడుతున్నామని తెలిపారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో కడప పార్లమెంటరీ టిడిపి బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పి.సత్యసాయి సుబ్బరాజు, దేవాంగ సాధికారిక సమితి కన్వీనర్ అంపావతిన నాగ సుబ్బరాయుడు, వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ తదితరులు ఉన్నారు.

వైద్య విభాగంపైన కలెక్టర్ గిరీష్ వీడియో కాన్ఫరెన్సు

రామసముద్రం మే 29, ప్రభాతవార్త

రామసముద్రం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు సోమవారం వైద్య విభాగంపై రివి మీటింగ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ గిరీష్ వైద్య విభాగం పనితీరుపై ఆరా తీశారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలలో రక్తహీనత,బాలింతలు మరియు ఫ్యామిలీ డాక్టర్ పనితీరు.వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ భార్గవి, ఏఎన్ఎంలు, ఎం.ఎల్.హెచ్.పి తదితరులు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా మండల మీట్

తంబళ్లపల్లె, మే 29, ప్రభాతవార్త:

సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. దయం ఎంపీపీ అనసూయమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి స్ఫూర్తితో తంబళ్లపల్లె మండలాన్ని మరింత అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు కష్టపడి పని చేయాలని సూచించారు. తహసీల్దార్ భీమేశ్వరరావు మండలంలో జరుగుతున్న రీ సర్వేపై వివరణ ఇస్తూ త్వరలో నిరుపేదలకు అసైన్ ల్యాండ్ పంపిణీకి సహకరిస్తామన్నారు. స్మశాన వాటికలు లేని గ్రామాల్లో స్మశాన వాటిక ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. డా.మునికుమార్ మాట్లాడుతూ మండలంలో నెలకు 26 రోజులు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా వైద్య సేవలు ఇస్తున్నట్లు చెప్పారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అశోక్ మాట్లాడుతూ మండలంలో జలజీవన్ మిషన్ ద్వారా 35పనులు జరిగాయని మరో 72 పనులకు ప్రతిపాదన పంపినట్లు చెప్పారు. ప్రతి గ్రామానికి తాగునీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే సహకారంతో వాటర్ ట్యాంక్‌లు ఏర్పాటు ప్రతి సచివాలయంలో మరుగుదొడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. వ్యవసాయ అధికారి రమణకుమార్ మాట్లాడుతూ గత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు 5వేల క్వింటాళ్ల వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేయగా కేవలం 2వేల హెక్టార్లు మాత్రమే సాగు చేశారన్నారు. పశు వైద్యాధికారిణి సుజన శ్రీ మాట్లాడుతూ గతంలో నిర్మించిన గోకులం బిల్లులు చెల్లించడానికి చర్యలు చేపట్టామని వైఎస్ఆర్ పశు బీమా సబ్సిడీతో పశుగ్రాస విత్తనాలు రైతులు పొందాలన్నారు. ఉపాధి హామీ ఏపీవో రామన్న మాట్లాడుతూ ఎమ్మెల్యే పిలుపు మేరకు మండలంలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా సాగి అదనంగా మరో 2వేల జాబ్ కార్డులు నమోదు చేసినట్లు చెప్పారు. విద్యుత్తు ఏఈ శేషాద్రి మండలంలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ల వివరాలు తెలుపుతూ అవసరమున్న రైతులు దరఖాస్తు చేసుకుంటే వెంటనే సరఫరాకు కృషి చేస్తామన్నారు. జగనన్న లేఅవుట్లలో గృహాలకు ఉచితంగా విద్యుత్తు కనెక్షన్లు ఇస్తామని లబ్ధిదారులు సహకరించాలన్నారు. ఎంఈవో త్యాగరాజు మాట్లాడుతూ మండలంలో ఈ విద్యా సంవత్సరానికి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం సరంజామా పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఐకేపీ ఏపీఎం గంగాధర్ మాట్లాడుతూ మండలంలో డీఆర్డీఏ ద్వారా ఆసరా పథకంలో మహిళా సంఘాలకు ఐదు కోట్లకు పైగా పంపిణీ చేసినట్లు చెప్పారు. శిశు సంక్షేమశాఖ, సిరి కల్చర్, ఆర్టీసీ, ఫారెస్ట్ అధికారులు తమ అభివృద్ధి పనులు వివరించారు. చివరగా మర్రిమాకులపల్లి సర్పంచ్ జ్యోతి మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి స్ఫూర్తితో ప్రజాప్రతినిధులు పని చేయాలని తమ పంచాయతీని రంగప్ప నాయుడు పంచాయతీగా మార్పు చేయాలని అధికారులను కోరారు. మండల మీట్‌కు హాజరుకాని పంచాయతీరాజ్, సాంఘిక సంక్షేమ శాఖ, రోడ్లు, భవనాల శాఖ ఎక్సైజ్ శాఖాధికారులకు మెమోలు ఇవ్వాలని ఎంపీపీ అనసూయమ్మ అధికారులను ఆదేశించారు. మండల మీట్‌లో ఎంపీడీవో ఆనంద్‌కుమార్, కోఆప్షన్ మెంబర్ జమాల్ బాషా, మండల వైస్ ప్రెసిడెంట్లు కరీం, కోటిరెడ్డి, సింగల్ విండో ఛైర్మన్ భార్గవ్‌రెడ్డి, ములకల చెరువు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రజని సురేంద్ర, ఆర్‌బీకే ఛైర్మన్ రెడ్డిమల్‌రెడ్డి, మల్లయ్య కొండ ఛైర్మన్ కె.ఆర్. మల్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణపై ముమ్మర గస్తీ..

– టుటౌన్ ఇన్‌స్పెక్టర్ ఇబ్రహీం

ప్రొద్దుటూరు క్రైం, మే 29, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు పట్టణంలో దొంగతనాలు మరియు ఇతర నేరాలను అరికట్టే చర్యలలో భాగంగా ఆదివారం అర్ధరాత్రి ప్రొద్దుటూరు పోలీసులు ముమ్మరంగా గస్తీ చేపట్టారు. ప్రొద్దుటూరు టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇబ్రహీం తమ సిబ్బందితో ముమ్మరంగా గస్తీ చేపట్టి అనుమానితులను, ఇళ్లు తాళాలు వేసిన ఇళ్లను తనిఖీ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు ప్రజలు రాత్రి వేళల్లో ఊర్లకు, ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని తద్వారా ఎల్‌హెచ్ఎంఎస్ సిస్టం ద్వారా ఇంట్లో కెమెరాలు ఏర్పాటు చేసి దొంగతనాలను అరికట్టవచ్చన్నారు. ప్రజలు ఈ ఎల్‌హెచ్ఎంఎస్ సిస్టంను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నిజం సినిమా షూటింగ్

చిన్నమండెం, మే 29ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని బస్టాండ్‌లో సోమవారం డైరెక్టర్ అనిల్ చెన్నూరు ఆధ్వర్యంలో కన్నీటి సాక్షిగా ఇది కథకాదు నిజం సినిమా షూటింగ్ జరిగింది. ఈ సందర్భంగా యాక్సిడెంట్‌కు సంబంధించిన సన్నివేశాలను హీరో ముజీబ్, హీరోయిన్ హేషన తదితర యాక్టర్లతో చిత్రీకరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్, ప్రొడ్యూసర్ పగడ పూల మల్లికార్జున మాట్లాడుతూ కుటుంబ సమేతంగా చూడదగిన ఈ సినిమాలో సస్పెన్స్, థ్రిల్లర్, హర్రర్, సెంట్‌మెంట్ సన్నివేశాలు ఉంటాయన్నారు. ఇప్పటి వరకు రాజమండ్రి, వీరబల్లి, రాయచోటి తదితర ప్రాంతాలలో 25 శాతం షూటింగ్ జరిగిందన్నారు. 3 నెలల్లో సినిమా పూర్తి చేసి వినాయక చవితికి రిలీజ్ చేయనున్నట్లు తెలిపారు. చిన్నమండెం మండల కేంద్రంలోని బస్టాండ్‌లో షూటింగ్ జరుగుతుండడంతో ప్రజలు ఎగబడి

కార్మికుడి మృతికి కారణమైన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

– సిపిఎం జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసులు

రాయచోటి, మే 29ప్రభాతవార్త:

రాయచోటి పట్టణం వరిగ రోడ్డు క్రాస్ లోని విజయడైరీ బిఎంసిలో కార్మికుడు మృతికి కారణమైన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిపిఎం అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం పాలడైరీ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుడి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం గాయపడిన కార్మికులు నాగరాజును పరామర్శించారు. మరణించిన జోగేంద్ర సింగ్ కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, గాయపడిన నాగరాజు కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. పోలీసులు, అధికారులు యాజమాన్యంతో కుమ్మకై కార్మికులకు అన్యాయం చేస్తే సహించేది లేదని కార్మికులకు మద్దతుగా సిపిఎం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సురేంద్ర, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పాత మార్కెట్ సమస్యలను పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

కడప కార్పొరేషన్, మే 29, ప్రభాతవార్త:

కడప పాత మార్కెట్‌లో సమస్యలు అధికంగా ఉన్నాయని తగు ఏర్పాట్లు చేయాలని కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్ చంద్‌ను మహబూబ్ బాషా కోరారు. ఈ మేరకు సోమవారం కడప నగరపాలక సంస్థలో వినతి పత్రాన్ని అందించారు. పాత మార్కెట్‌లో దుకాణా షాప్‌లు ఉన్నాయని అక్కడ రేకులు అడ్డుగా ఉన్నాయని వాటిని తొలగించాలని కోరారు. ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని తెలిపారు. పాత మార్కెట్‌ను సందర్శించి తగు ఏర్పాట్లు చేపట్టాలని కోరారు.

విద్యార్థులకు పుస్తక పఠనం

ఒంటిమిట్ట మే29 ప్రభాతవార్త:

గ్రందాలయంలో విదా ర్థులకు పుస్తక పఠనం కార్యక్రమం నిర్వహిం చారు.. సోమవారం ఒంటిమిట్టలోని గ్రందాలయంలో సమ్మర్ క్యా ంపులోబాగంగా పుస్తక పఠనం, నీతి కథలు చెప్పించారు. తరువాత త్రిబాష డిక్షనరీలోని పదాలను ఉచ్చరణ చేయించారు. ఆనంతరం విద్యార్థులతో డాన్సులు, పాటలు పాడించారు. ఆటలలో బాగంగా కోకో, కబడ్డి ఆటలు ఆడించారు. ఈ కార్యక్రమంలో గ్రందాలయ ఆదికారి సుదాకర్, విద్యార్థులు పాల్గొన్నరు.

విద్యార్థులు ఇష్టపడే కోర్సులను ప్రవేశపెడతాం

బిటి కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి

మదనపల్లెక్రైం, మే 29 ప్రభాతవార్త :

బిటి కళాశాలలో ఈ ఏడాది డిగ్రీ ప్రవేశాల్లో విద్యార్థులకు ఇష్టమైన కోర్సులను ప్రవేశపెట్ట నున్నట్లు ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ ఏడాది నుంచి డిగ్రీ కోర్సుల్లో నూతన విధానం అమలులోకి రానుందనాన్నరు. గతంలో 3 సంవత్సరాలు వున్న డిగ్రీని నాలుగేళ్లకు మార్పు చేయటం జరిగిందన్నారు. డిగ్రీ రెండు సంవత్సరాలు పూర్తి చేసిన విద్యార్థులకు డిప్లామా సర్టిఫికేట్, మూడు సంవత్సరాలు పూర్తి చేసిన విద్యార్థులకు డిగ్రీ సర్టిఫికేట్, నాలుగు సంవత్సరాలు పూర్తి చేసిన విద్యార్థులకు హానర్ సర్టిఫికేట్ ఇవ్వటం జరుగుతుందన్నారు. హానర్ సర్టిఫికేట్ పొందిన విద్యార్థులు నేరుగా పిహెచ్‌డి చేయటానికి అర్హులు అవుతారన్నారు. గత ఏడాది ఫలితాలను పరిశీలించి అధ్యాపకులుకు తగు సూచనలు ఇవ్వటం జరిగిం దన్నారు. ప్రస్థుతం జరుగుతన్న బదిలీల్లో బిటి కళాశాలకు కొత్త అధ్యాపకులు రావటం జరుగుతుందన్నారు. బదిలీల తరువాత అధ్యాపకుల కొరత వుంటే గెస్ట్ లెక్చరర్‌లను నియమించి విద్యాభోదన చేయిస్తామన్నారు. నూతన విద్యా విధానంపై త్వరలో విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రస్థుతం కళాశాలలో అడ్మిషన్లు జరుగు తున్నాయని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఫిర్యాదులను పరిష్కరిస్తాం : డిఎస్పీ కేశప్ప

మదనపల్లె, మే 29 ప్రభాతవార్త :

పోలీస్‌స్టేషన్లకు వచ్చే ఫిర్యాదులన్ని వెంటనే పరిష్కరిస్తామని మదనపల్లె డిఎస్పీ కేశప్ప తెలిపారు. సోమవారం డిఎస్పీ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. తన దృష్టికి వచ్చే ప్రతి ఫిర్యాదను సంబంధిత పోలీస్‌స్టేషన్లకు పంపిస్తామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు తక్షణం చర్యలు తీసుకుంటామన్నారు. నేరాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరిస్తామన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

ఆర్డీవో ఎంఎస్.మురళి

మదనపల్లె, మే 29 ప్రభాతవార్త :

ప్రజాసమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఆర్డీవో ఎంఎస్.మురళీ తెలిపారు. సోమవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి ఆర్డీవో వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ స్పందనలో వచ్చే సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారుల ద్వారా చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. స్పందనలో భూ సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి అర్జీలు వచ్చాయమన్నారు. అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. సచివాలయాల్లో కూడా ఫిర్యాదులు చేయవచ్చన్నారు.

వెలుగు ప్రత్యేక పాఠశాలలో అన్నదానం

మదనపల్లె, మే 29 ప్రభాతవార్త :

పట్టణంలోని మారుతీ సూపర్ మార్కెట్ నిర్వాహకులు నాగేంద్రప్రసాద్ కుమార్తె విమలశాన్వి పుట్టినరోజు పురస్కరించుకుని వెలుగు ప్రత్యేక పాఠశాలలో అన్నదానం చేశారు. ఆదివారం నాగేంద్రప్రసాద్ కుటుంబసమేతంగా వెలుగు ప్రత్యేక పాఠశాలలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో కుటుంబసభ్యులు శివకుమారి, అనురుద్, వెలుగు సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి

మదనపల్లెక్రైం, మే 29 ప్రభాతవార్త :

స్థలం వివాదం విషయంలో జరిగిన ఘర్షణలో వ్యక్తిపై దాడి చేసిన సంఘటన సోమవారం ఉదయం జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. పట్టణంలోని దిగువకమ్మపల్లిలో నివాసం వున్న మల్లయ్యనాయుడు కుమారుడు లీలాసాగర్‌కు, ఆదినారాయణరెడ్డిలకు గత కొంతకాలంగా స్థలం వివాదం కొనసాగుతోంది. ఆ స్థలంకు సంబంధించి ఆదినారాయణరెడ్డికి ఎలాంటి హక్కులేకపోయినా కొంత మంది అనుచరులతో అక్కడికి చేరుకుని గోడను పగలగొట్టి బంకు ఏర్పాటు చేస్తుండగా, లీలాసాగర్ నాయుడు అడ్డుకున్నాడు. ఆ సమయంలో ఆదినారాయణరెడ్డి, అతని అనుచరులు గడ్డపారాలు, కత్తులతో లీలాసాగర్ నాయుడుపై దాడికి పాల్పడ్డారు. దాడిలో గాయపడిన లీలాసాగర్ నాయుడుని జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. అతని ఫిర్యాదు మేరకు, ఆదినారాయణరెడ్డి, అతని అనుచరులులపై కేసు నమోదు చేసినట్లు రెండవ పట్టణ సిఐ మురళీకృష్ణ తెలిపారు.

రామకోటి యజ్ఞాన్ని విజయవంతం చేయాలి

కలికిరి, మే 29, ప్రభాతవార్త:

వాల్మీకిపురం మండలం కాకిరేవుపల్లెలో జూన్ 2వ తేదీ శుక్రవారం కోదండరామాలయంలో చేపట్టనున్న రామకోటి యజ్ఞం భజన కార్యక్రమాన్ని భక్తులు విజయవంతం చేయాలని ఆలయ పూజారి రామసిద్ధారెడ్డి పిలుపు నిచ్చారు. రామకోటి యజ్ఞంపై గ్రామాల్లో పర్యటిస్తూ కరపత్రాలు భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం బంగారుపాళెం మండలం జె.కొత్తూరు కోదండ రామయ్య హెచ్‌టీఆర్ మాణిక్యవేలు స్వాముల వారి శిష్యులు తమన్న, ప్రసన్న, వెంకటస్వామి, ధనుంజయరెడ్డిలతో రామకోటి యజ్ఞన, భజన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కార్యక్రమానికి అర్చకులు మయూరం అనీల్‌కుమార్ బట్టర్, పెరిగొండ లక్ష్మీనరసింహస్వామి, అర్చకులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

డిగ్రీలో ప్రవేశానికి ధరఖాస్తులు ఆహ్వానం

రామసముద్రం, మే 28 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని చెంబకూరు రోడ్డులో ఉన్న అమరావతి డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో దూరవిద్యకోర్సులు కూడా ఈ కళాశాలలో అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.వివరాలకు 8494004251ను సంప్రదించాలని తెలిపారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకూడదు : ఎస్ఐ

వీరబల్లి మే 29, ప్రభాతవార్త

బహిరంగ ప్రదేశాలల్లో మద్యం, దూమాపణం (పొగ) త్రాగరాదనీ యస్ ఐ చంద్ర మోహన్ తెలిపారు సోమవారం అయన స్థానిక విలేకరుల తో మాట్లాడుతూ మద్యంతో పాటు దూ

పేదలపై రాళ్లు వేసి దారుణంగా అవమానించడం తగదు

పులివెందుల రూరల్, మే 29, ప్రభాతవార్త ః

అమరావతిలో పేదలు ఉండకూడదని, ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి పోతున్న పేదలపై రాళ్లు వేసి దారుణంగా అవమానించడం టీడీపీ దుర్మార్గపు చర్య అని పులివెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. పులివెందులలో సోమవారం టీడీపీ దుర్మార్గపు వైఖరిని ఖండిస్తూ బైకు ర్యాలీ నిర్వహించారు. కడప రోడ్డులోని వైఎస్ఆర్ సర్కిల్ నుండి ప్రధాన రహదారుల మీదుగా ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా వైఎస్ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చే విధంగా జగన్‌రెడ్డి కాలనీలను, గ్రామాలను నిర్మిస్తోంటే అటువంటి సంక్షేమానికి సెంటు స్థలం అంటూ స్మశానమే బెటర్ అంటూ దుర్మార్గపు మాటలు మాట్లాడడం తగదన్నారు. ఇలాంటి చర్యలను తెదేపా మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లైస్ డైరెక్టరు గంగాధర్‌రెడ్డి, మున్సిపల్ రెండో వైస్‌చైర్మన్ హఫీజ్, వైకాపా డైరెక్టర్లు, కౌన్సిలర్లు, బూత్ కమిటి సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలలు తెరిచేలోగా పనులు పూర్తి చేయండి

వేంపల్లె, మే 29, ప్రభాతవార్త ః

రాష్ట్ర ప్రభుత్వంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు-నేడు పనులను పాఠశాలలు పున:ప్రారంభించే లోగా పూర్తి చేయాలని పులివెందుల సబ్ డివిజనల్ డీఈ బి.రాముడు పేర్కొన్నారు. సోమవారం వేంపల్లెలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో చేపడుతున్న నాడు-నేడు పనులను ఆయన ప్రధానోపాధ్యాయురాలు వనిపెంట షకీలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రతి పనిని సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఏఈలు లోకేష్, శ్రీకాంత్‌రెడ్డిలతో ఆయన చర్చించారు. అనంతరం ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో ఇటీవల చేపట్టిన ఫేజ్2 పనులపై ఆరా తీసి పరిశీలించి ప్రత్యేకంగా ప్రధానోపాధ్యాయురాలు వనిపెంట షకీలను అభినందించారు.

వాలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శం

వేంపల్లె, మే 29, ప్రభాతవార్త ః

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టిన సచివాలయాల్లోని వాలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఎంపీపీ లక్ష్మిగాయత్రి, ఏపీ ఐఐసి డైరెక్టరు కె.చంద్ర ఓబుళరెడ్డి, సర్పంచి శ్రీనివాసులు అన్నారు. సోమవారం వేంపల్లెలోని శ్రీవెంకటేశ్వర కల్యాణ మండపంలో ఎంపీడీవో మల్లికార్జునరెడ్డి అధ్యక్షతన వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లను సత్కరించారు. రూ.20వేలు, రూ.10వేలు బహుమతులు అందించారు.

కడప-బెంగళూరు రైల్వేలైన్ పనులు పూర్తి చేయాలి

రాయచోటి, మే 29ప్రభాతవార్త:

కడప - బెంగళూరు రైల్వేలైన్ పనులు వెంటనే చేపట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం లక్కిరెడ్డిపల్లి నుంచి రాయచోటి కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహించారు. పార్లమెంట్ సభ్యులు చర్యలు తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో చర్చించి బెంగళూరుకు రైల్వేలైన్ వేయాలని లేనిపక్షంలో పార్టీ ఆందోళన ఉధృతం చేస్తుందని సిద్దిగాల శ్రీనివాసులు, రైతు సంఘం నాయకుడు రంగారెడ్డి తెలిపారు. పాదయాత్రలో సిపిఐ కార్యవర్గ సభ్యులు, వ్యవసాయ కూలీలు, మహిళలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసం టిడిపి సాహసోపేతమైన నిర్ణయాలు

- మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి

రాయచోటి, మే 29ప్రభాతవార్త:

యువతకు ప్రతి ఏటా ఉద్యోగాల కల్పనతో పాటు నిరుద్యోగ భృతి అందించడమే కాకుండా మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ మహానాడు వేదికగా ఎన్టీఆర్ శతజయంతి సాక్షిగా రాష్ట్ర భవిష్యత్ భరోసా కల్పిస్తూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు మేనిఫెస్టో ప్రవేశపెట్టాడని రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన రాయచోటి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌బాబు ఇవ్వగలం పాదయాత్ర సందర్భంగా రాష్ట్రంలో నిరుద్యోగ యువతియువకులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు చంద్రబాబునాయుడు బాదుడే బాదుడు కార్యక్రమం, మన రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి వెళ్లినప్పుడు ప్రజల నుండి వచ్చిన ఎన్నో రకాల సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఆ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మహానాడు సందర్భంగా టిడిపి మేనిఫెస్టో తయారు చేసి ప్రకటించడం జరిగిందన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో పేదిరక నిర్మూలనే తెలుగుదేశం పార్టీ ముందున్న లక్ష్యమన్నారు. భవిష్యత్‌కు భరోసా కల్పించే విధంగా చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ఉందన్నారు. నేటి వైసిపి పాలనలో గడిచిన నాలుగేళ్లలో పరిశ్రమలు లేవు, పెట్టుబడులు లేవు, ఉద్యోగాలు లేక నిరుద్యోగులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో గెలిచి చందబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, గాలివీడు మండల క్లస్టర్ ఇన్‌ఛార్జ్ సత్యారెడ్డి, పెమ్మాడపల్లె సర్పంచ్ పల్వపు వాసు, గుర్రం సుబ్బయ్యనాయుడు,మాజీసర్పంచ్ బసయ్య పాల్గొన్నారు.

రాష్ట్రానికి బిజెపి ఒక శనిగ్రహం

- కాంగ్రెస్ పార్టీ మీడియా ఛైర్మెన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

రామాపురం, మే 29ప్రభాతవార్త:

కేంద్ర రాష్ట్రాలకు బీజేపీ ప్రభుత్వం ఒక శనిగ్రహం లాంటిదని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మాజీ రాజ్యసభ సభ్యులు, రాష్ట్ర మీడియా ఛైర్మెన్ డాక్టర్ ఎన్. తులసిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రాచపల్లి పంచాయతీ గంగనేరు కోటర్స్‌లో సోమవారం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామంలో మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు పూలమాలలు చేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రం లో బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేక హోదాకు పంగనామాలు పెట్టి కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్‌కు స్వస్తి పలికిందన్నారు. రాచపల్లి పంచాయతీ గంగనేరు కోటర్స్‌లో సోమవారం మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి, రాయచోటి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ అలాప్రకాష్‌ల ఆధ్వర్యంలో వైకాపా పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి 40 కుటుంబాలు చేరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండి జకరయ్య, నజీర్ అహమ్మద్, సుల్తాన్, గౌస్, శ్రీనివాసులు, ఖాదర్‌వల్లి, ఖాదర్, నాగరాజు, రవణమ్మ, లతా, బేబి, నరసింహారెడ్డి, అమీర్, ఉత్తన్న, షేక్ రఫీ, వేణుగోపల్, మంజునాథ్, చిన్నకృష్ణ, ఖదీర్ పాల్గొన్నారు.

నారాలోకేష్‌కు ఘన స్వాగతం

కడప వైద్యవిభాగం, మే 29, ప్రభాతవార్త:

తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి యువ గళం ఆశాకిరణం నారా లోకేష్ రాజమహేంద్రవరంలో జరిగిన మహానాడు మరియు ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు ముగించుకొని కడప జిల్లాలో యువగళం పాదయాత్రకు విచ్చేయుచున్న సందర్భంగా కడప విమానాశ్రయం నందు సోమవారం తెదేపా కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమీర్‌బాబు నారా లోకేష్‌కు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కడప నగర ప్రధాన కార్యదర్శులు జలతోటి జయకుమార్, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, తెలుగుదేశం పార్టీ పార్లమెంటు ఆర్గనైజర్ సెక్రటరీ బుర్రి రెడ్డయ్య యాదవ్, 47వ డివిజన్ ఇన్‌ఛార్జి కొండ్రెడ్డి జనార్దన్‌రెడ్డి, మృత్యుంజయకుంట రమేష్‌బాబు, నూర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మేనిఫెస్టోలో పేదలకు పెద్దపీట

బద్వేలు, మే 29 ప్రభాతవార్త :

రాజమండ్రిలో జరిగిన మహానాడులో టీడీపీ విడుదల చేసిన మినీ మేనిఫెస్టోలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు పెద్దపీట వేశారని టీడీపీ నాయకులు డా॥ ఓబుళాపురం రాజశేఖర్ అన్నారు. ఎన్నికల ప్రణాళికలో భాగంగా మహిళల కోసం వినూత్న పథకాలను ప్రకటించడం ప్రజలందరినీ ఆలోచింప చేయడం, మహిళలు తెలుగుదేశం వైపు మొగ్గు చూపుతున్నారని ప్రస్ఫుటంగా అర్థమైందన్నారు. 18 నుండి 59 సంవత్సరాల మహిళలకు నెలకు 1500 రూపాయలు, తల్లికి వందనం ద్వారా ప్రతి బిడ్డకు రూ.15 వేలు, యువతకు నిరుద్యోగ భృతి క్రింద రూ.3 వేలు, ప్రతి రైతుకు 20 వేలు, ప్రతి ఇంటికి సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం లాంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను ఆలోచింపచేసేలా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేయడం అభినందనీయం అన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంలాగా బీసీలకు కూడా రక్షణ చట్టం చేయడం వలన సమాజంలో రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను మరవడమే గాక అభివృద్ధి వైపు దృష్టిపెట్టకుండా చెప్పేది ఒకటి, చేసేందొకటి అన్న చందంగా తయారైందన్నారు. మహానాడులో బద్వేలు యువ నేత రితీష్‌రెడ్డి పార్టీకి విరాళం ఇవ్వడంతో స్వయంగా చంద్రబాబు సత్కరించడం గర్వ కారణంగా ఉందని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే మేడాపై కరపత్రాల పంపిణీ వ్యవహారంలో 'కేసు' నమోదు

కరపత్రాలతో దుష్ప్రచారం చేస్తే కఠిన చర్యలు : డిఎస్‌పి విఎన్‌కె చైతన్య

రాజంపేట అర్బన్, మే 29 ప్రభాతవార్త

రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డిపై కరపత్రాలు ద్వారా దుష్ప్రచారం చేసిన వ్యవహారంలో పోలీసు కేసు నమోదు అయ్యింది. గత రెండు రోజులుగా ఎమ్మెల్యేపై 'ఈ పాపం ఎవరిది రాజంపేట పాలకుడా' పేరుతో నందలూరు, సుండుపల్లె, రాజంపేటల్లో కరపత్రాలు వెలుగు చూశాయి. గత నాలుగేళ్లలో రాజంపేట నియోజకవర్గంలో అభివృద్ధి జరగకపోవడం అంతకుముందు కూడా తెలుగుదేశం హయాంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఏమి చేయలేదని పరోక్షంగా కరపత్రాల్లో పేర్కొన్నారు. అంతేగాకుండా అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయిన వ్యవహారంలో పాపం ఎవరది అని, రాజంపేట జిల్లా కేంద్రం రాకుండా పోవడానికి కారణం ఎవరని, రాజంపేట మున్సిపాలిటి అభివృద్ధికి అడ్డుపడుతున్నది ఎవరని, నియోజకవర్గంలో 6 మండలాల్లో తమ్ముళ్ల పాలనతో దోచుకోవడం ఇదెక్కడి న్యాయమని, సుండుపల్లె మండలంలో జగనన్నకాలని స్థలాలను కూడా దోచుకున్నది ఎవరంటూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రత్యక్షంగా ఎమ్మెల్యే పేరు ప్రస్తావించకపోయినా ఆయనను లక్ష్యంగా చేసుకుని దుష్ప్రచారం చేస్తున్నారంటూ మొదట నందలూరు పోలీసులకు వైకాపా నేతలు ఫిర్యాదు చేశారు. అనంతరం సోమవారం రాజంపేట డిఎస్‌పి విఎన్‌కె చైతన్యను కలిసి కరపత్రాల పంపిణీపై కఠినచర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. కరపత్రాల పంపిణీకి సంబంధించి ఎమ్మెల్యే గౌరవ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని, బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని కరపత్రాల పంపిణీలోను, సామాజిక మాధ్యమాల ద్వారాను ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని బిర్లా నరేష్, రేనాటి ఆఫవేంద్రరాజు, ఉసిరికాయల సిద్ధార్థగౌడ్, మరికొంతమందిపై ఫిర్యాదు చేశారు. ప్రజల్లో అలజడులు రేపుతూ ఎమ్మెల్యే పరువు ప్రతిష్టలకు భంగం కలిగిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం రాజంపేట అర్బన్ సిఐ నరసింహారావును కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి విఎన్‌కె చైతన్య మీడియాతో మాట్లాడుతూ ప్రజలను రెచ్చగొట్టే విధంగా అలజడి రేపేవిధంగా ఒకరి పరువు ప్రతిష్టలకు భంగం కలిగించేలా కరపత్రాలు పంపిణీ చస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొదట బైండోవర్ కేసులు నమోదు చేస్తామని ఆ తర్వాత మార్పు రాకపోతే కఠినమైన చట్టాలను ఉపయోగించి కేసు నమోదు చేస్తామని డిఎస్‌పి హెచ్చరించారు. ఈ కేసు ప్రస్తుతం ఎవరిపైనా నమోదు చేయలేదని, తమకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని నందలూరు ఎస్ఐ మైనుద్దీన్ 'వార్త'కు తెలిపారు. డిఎస్‌పిని కలిసినవారిలో వైకాపా నేతలు ఉమామహేశ్వర్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, మాజీ ఎంపిపి లక్ష్మీనరసయ్య, నడివీధి సుధాకర్, రామకృష్ణ, అమీర్, కృష్ణారావు, నరసయ్య, పసుపులేటి సుధాకర్, వెలగచర్ల గంగిరెడ్డి, జివి సుబ్బారెడ్డి, వడ్డె రమణ తదితరులు పాల్గొన్నారు.

బహుజనులంతా ఏకమై రాజ్యాధికారం సాధించాలి

బద్వేలు అర్బన్, మే 29 ప్రభాతవార్త :

బహుజనులంతా ఏకమై రాజ్యాధికారం సాధించాలని బహుజన సమాజ్ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జానకి ప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి అధ్యక్షులు నుసిమి గౌస్ పీర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బహుజన సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జానకి ప్రసాద్, జిల్లా అధ్యక్షులు డి.ఎస్.జయరాం, జిల్లా ఇన్‌ఛార్జ్ సగిలి గుర్రప్ప మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బక్కా పరంజ్యోతి ఆదేశాల మేరకు ఇంటింటికీ బిఎస్‌పి కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని 7 మండలాల్లో ఉన్న అన్ని గ్రామాలలో ప్రతి ఇంటిని బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు సందర్శించి ప్రతి ఇంటికి బిఎస్‌పి సిద్ధాంతాన్ని తెలియజేశామన్నారు. అదే విధంగా రాబోవు ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ అత్యధిక మెజార్టీతో అధికారంలోకి రావాలని సూచించారు.కార్యక్రమంలో జిలా ప్రధాన కార్యదర్శి ఓబయ్య, ఉపాధ్యక్షులు బాల చంద్ర, నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు సుందరయ్య, ఏసోబు, సూర్య, విజయ్, రఫి, శ్రీకాంత్, రామకృష్ణ, బిఎస్‌పి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వాలంటీర్ల సేవలు అభినందనీయం

- ఎమ్మెల్యే డా॥ సుధ

బద్వేలు అర్బన్, మే 29 ప్రభాతవార్త :

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వాలంటీర్ల సేవలు అభినందనీయం అని ఎమ్మెల్యే డా॥ సుధ, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, కన్వీనర్ ఈగ యద్దారెడ్డిలు అన్నారు. సోమవారం మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ భవనంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించి మున్సిపాలిటీ పరిధిలోని 23 సచివాయాలలో పనిచేసే 306 మంది వాలంటీర్లలో 301 మంది వాలంటీర్లకు ఒక్కొక్కరికి 10 వేల రూపాయలు వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తూ సేవా పురస్కారాలు అందజేయడంతో పాటు, 5మంది వాలంటీర్లకు ఒక్కొక్కరికి 20 వేల రూపాయలు వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తూ సేవా రత్న పురస్కారం మరియు ప్రశంసా పత్రాలను అందజేసి శాలువా, పూలమాలలతో వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా॥ సుధ, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పథకాలను స్వయంగా ప్రజల ఇంటి ముంగిటికే చేర్చే విధంగా వాలంటీర్లు అందజేయడమే కాకుండా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారికి ఏ శాఖల్లో అవసరమైన వారి సమస్యలను ఆయా శాఖల అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కరించే విధంగా వాలంటీర్లు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గోపాలస్వామి, కన్వీనర్ ఈగ యద్దారెడ్డి, బిజ్జం రమణ, సింగసాని శివయ్య, పూనిపర్తి అనిల్ కుమార్, దుద్దుకూరు సత్యనారాయణ, సరిటాల మౌలాలి, షఫితో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వృద్ధులు, వికలాంగులు సైతం పింఛన్ తీసుకోవాలంటే రెండు రోజుల పాటు వారి పనులను సైతం వదులుకొని పంచాయతీ కార్యాలయాల వద్ద కాపు కాయాల్సిన పరిస్థితి ఉండేదని, అయితే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకొని 1వ తారీఖునే తెల్లవారుజామునే వాలంటీర్ల ద్వారా వృద్ధులు, వికలాంగుల ఇంటి వద్దకే వెళ్ళి పింఛన్ ఇవ్వడమే కాకుండా రేషన్ కూడా ఇంటి వద్దనే ట్రాక్టుల ద్వారా పంపిణీ చేయడంలో వాలంటీర్ల సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ డిఈ సుమన్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పవన్, డిపిఓ సునీల్‌తో పాటు పలువురు మున్సిపల్ సిబ్బంది, పలువురు వైసీపీ నాయకులు, మహిళా కౌన్సిలర్లు పూనిపర్తి ఉమ, బిజ్జం రాజేశ్వరి, ఆవుల శివ కుమారి, రత్నమ్మతో పాటు పలువురు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- మాజీ ఎమ్మెల్యే

రామాపురం, మే 29ప్రభాతవార్త:

రామాపురం మండలంలో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి ఆకస్మికంగా పర్యటన అనంతరం మండలంలో పలు సమస్యలపై సోమవారం ఆరా తీశారు. రీసర్వే, రైతులకు 1బి అడంగల్ల తదితర సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ అరవింద్ కిసక్స్‌ని మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి ఆదేశించారు.కార్యక్రమంలో నాగభూషణ్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, రఘు, సుబ్బయ్య, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, ఓబులేసు పాల్గొన్నారు.

నవదాన్యాల సాగు... నేలతల్లికి బాగు

వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి

రైల్వేకోడూరు రూరల్, మే 29 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని ఎంపిపి కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటి మేనేజర్ ప్రకృతి వ్యవసాయంపై ఖరీఫ్ ప్రణాళిక 2023-24న సంవత్సరానికి గాను నవదాన్యాల సాగు నేలతల్లికి బాగు అనే కార్యక్రమాన్ని వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి నేతృత్వంలో ప్రకృతి వ్యవసాయంపై తమ సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ భావితరాలకు అనుగుణంగా ప్రకృతి సేద్యాన్ని ప్రతిఒక్క రైతుకు సూచనలతో పండించేవిధంగా సిబ్బంది పనిచేయాలని ఆయన సూచించారు. క్రిమిసంహారక మందులు, కల్తీ ఎరువులు వాడకుండా పూర్తిస్థాయిలో సహజ సిద్ధమైన పంటలను పండించి ఆరోగ్యకరంగా ఉండేందుకు రైతుల్లో అవగాహన పెంచి పూర్తిస్థాయిలో ప్రకృతి సేద్యాన్ని రైతులు సద్వినియోగం చేసుకునేవిధంగా సిబ్బంది కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా రైల్వేకోడూరు మండలంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బంది మండలంలో 32 మంది ఉండగా కేవలం 20 మంది హాజరు కావడం పట్ల ఆయన అసహనాన్ని వ్యక్తం చేశారు. ప్రతినిత్యం ఫోన్‌ద్వారా ప్రతి ఒక్క సమాచారాన్ని అందరూ రైతులకు అవగాహనతో ఉండి పనిచేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా ప్రతిరైతుకు అవసరమైన చోట ప్రకృతి వైద్యాన్ని ఏర్పాటు చేసి అందరి మన్ననలను పొందేవిధంగా తరతరాలకు ఉపయోగపడే వ్యవసాయ పంటలను పెంపొందించే దిశగా ప్రకృతి వ్యవసాయం సిబ్బంది కృషి చేయాలన్నారు. వారంలో అవసరమైన రైతుల వద్దకు వెళ్లి ప్రకృతి వ్యవసాయం చేసే విధంగా తాను కూడా నిత్యం అందుబాటులో ఉండి సూచనలు ఇస్తామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి సుధాకర్, పి.ఉషా, యూనిట్ ఇన్‌ఛార్జి జయమ్మ, గోవిందు, పవన్, ఐసిపిఎస్‌తో పాటు సర్పంచ్‌లు దొమ్మరాజు

చంద్రబాబు మేనిఫెస్టో అపద్దాల పుట్ట



దువ్వూరు, మే 29, ప్రభాతవార్త:

రాజమండ్రిలో తెదేపా నిర్వహించిన మహానాడులో మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టో అపద్దాల పుట్ట అని మైదుకూరు ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి అన్నారు. సోమవారం దువ్వూరులోని ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద నుంచి దువ్వూరు, మైదుకూరు, ఖాజీపేట మీదుగా మోటారు బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోకు నిరసనగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. 2014లో చంద్రబాబు 650 హామీలు ఇచ్చారని అందులో ఒక్క శాతం కూడా అమలు చేయలేదన్నారు. రైతులకు రుణ మాఫీ చేస్తానని రుణాలు కట్టవద్దని చెప్పి అందులో పూర్తిగా విఫలమై వడ్డీలు కట్టలేక రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు. డ్వాక్రా మహిళలు రుణమాఫీ చేస్తానని ప్రకటించి మోసగించారన్నారు. బంగారు రుణాలు కూడా చెల్లించి ఇంటికి బంగారు తెప్పిస్తానని నయవంచనకు పాల్పడ్డాడన్నారు. కేవలం అధికారం కోసం రాజమండ్రిలో ఉచిత మేనిఫెస్టో ప్రవేశపెట్టారని దీని వల్ల లాభం లేదన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రం శ్రీలంక, వెనిజులా అవుతుందని విమర్శించిన చంద్రబాబు తాను ప్రకటించిన మేనిఫెస్టోతో రాష్ట్రం ఎలా మారుతుందో చెప్పాలన్నారు. అధికారం కోసం కల్లబొల్లి మాటలు మానుకోవాలన్నారు. ఎన్ని పథకాలు ప్రకటించినా జగన్ పాలన రావడం ఖాయమన్నారు. ఈ ర్యాలీలో రాష్ట్ర వ్యవసాయ ప్రధాన సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జడ్పీటీసీ ఏరువ కృష్ణయ్య, మండల వైకాపా నాయకులు, నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో అపార నష్టం

చిట్వేలి, మే 29 ప్రభాతవార్త

అంతంత మాత్రమే వ్యవసాయన్ని నెట్టుకొస్తున్న రైతులపై ఆదివారం ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం